Follow: @ANNTELUGU

29-12-2025

ANN తెలుగు

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 5 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## మోదీ పాక్‌కు భయపడుతున్నారు

**కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఫైర్**

**హైదరాబాద్, మహా :** పాకిస్థాన్ కు ఇందిరాగాంధీ అంటే గడగడ లాడే పరిస్థితి ఉండేదని, కానీ ఈనాడు మోదీ పాకిస్థాన్‌కు భయ పడుతున్నాడని టీపీసీసీ చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. దేశం సామాన్యుల చేతికి రావాలని ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయీకరణ చేశారని, రాజీవ్ గాంధీ సాంకేతికతను దేశానికి పరిచయం చేశారన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం గాంధీ భవన్‌లో నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ, నెహ్రూ, పటేల్ విగ్రహాలకు పూలమాల వేసి మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు నివాళులు అర్పించారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన ఆర్థిక సంస్కరణలతో పీవీ నరసింహారావు దేశాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారని, ఈరోజు మోదీ మాత్రం గాంధీ పేరు తొలగించి ఆ పథకాన్ని నీరు గార్చే పని చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో పార్టీ ఏర్పాటు అయిందని ఆయన అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర ఎనలేనిదని, మహనీయుల త్యాగం ముందు అధికార దాహంతో రాజ్యమేలుతున్న నాయకులు ఎంత? ..నెహ్రూ ప్రధాని కాకుండా ఉంది ఉంటే ఈ దేశం ఏమయ్యేదో ఊహించలేం.. ఆయన పోషించిన పాత్ర వల్లే.. దేశం ఈ స్థాయికి ఎదిగిందన్నారు.

**టాప్ న్యూస్**

### సినిమాలకు గుడ్ బై



- విజయ్ సంచలన ప్రకటన
- పూర్తి స్థాయి రాజకీయాలకే సమయం
- 'జన నాయగన్' తన చివరి చిత్రమని స్పష్టం చేసిన తళపతి

02

### ఆమ్రపాలికి ప్రమోషన్



- ప్రభుత్వ కార్యదర్శి హోదా
- 2010 బ్యాచ్ కు పదోన్నతులు

02

### ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా సురేష్ బాబు



- పెద్ద నిర్మాతల ప్యానల్ దే హవా

02

# సభలో సవాల్

## ఇటు రేవంత్.. అటు కేసీఆర్

### రెండేళ్ళ తర్వాత సభలో చర్చకు కేసీఆర్

నదీజలాల అంశంపై మంత్రి ఉత్తమ్, అధికారులతో సీఎం చర్చలు

నదీజలాలపై రాజీపడే ప్రసక్తేలేదని స్పష్టీకరణ

కేసీఆర్ సభకు రావాలి.. ప్రభుత్వం హుందాగా వ్యవహరిస్తుంది మంత్రి శ్రీధర్ బాబు

గతంలో కాళేశ్వరంపై పీపీటీ నిర్వహించి కాంగ్రెస్ కు అవకాశమివ్వని కేసీఆర్

**నదీ జలాలపై రాజీపడే ప్రసక్తేలేదు : శ్రీధర్ బాబు**

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం అవుతాయని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆదివారం అసెంబ్లీ అధికారులతో శ్రీధర్ బాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి.. సభలో చర్చించే అంశాలను బీఏసీలో ఖరారు చేస్తామన్నారు. ప్రతిపక్షాల అనుమానాలు నివృత్తి చేస్తామని, ప్రజలకు వాస్తవాలను వివరిస్తామన్నారు. నదీ జలాలపై రాజీపడే ప్రసక్తే ఉండదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నామన్నారు. సభలో ప్రభుత్వం హుందాగా వ్యవహరిస్తుందని చెప్పారు.



**హైదరాబాద్, మహా:** రెండేళ్ళ తర్వాత తెలంగాణ శాసనసభలో ఆసక్తికర వాతావరణం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి వరుస సవాళ్ళ నేపథ్యంలో ఎట్టకేలకు సభకు రావాలని మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కేసీఆర్ డిసైడ్ అయ్యారు. సభలో పాల్గొనేందుకు వీలుగా ఆదివారం సాయంత్రమే ఆయన ఫామ్ హౌజ్ నుండి బంజారాహిల్స్ నందినగర్ లోని నివాసానికి చేరుకున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నదీజలాలపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీని పకడ్బందీగా ప్రజలకు కళ్ళకుకట్టినట్లు వివరించాలని మంత్రి ఉత్తమ్ కు సూచించారు. ఏపీ అంశాలు ప్రధానంగా ప్రస్తావించాలన్న అంశంపై మంత్రి ఉత్తమ్ , నీటిపారుదల శాఖ ముఖ్య అధికారులతో చర్చించినట్లు తెలిసింది.

మిగతా 2లో



### దేశ భద్రత విషయంలో రాజీ ప్రసక్తేలేదు

- ఆపరేషన్ సింధూర్ భారతీయులకు గర్వకారణం
- మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ

**ఢిల్లీ, మహా:** ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు.

మిగతా 2లో



### వెండి మెరుపులు

- ప్రపంచంలో మూడో అత్యంత విలువైన ఆస్తిగా గుర్తింపు
- యాపిల్, ఆల్ఫాబెట్‌లను అధిగమించి మూడో స్థానం

**మహా:** ప్రపంచంలోని అత్యంత విలువైన ఆస్తుల జాబితాలో వెండి సంచలనం సృష్టిస్తోంది. టెక్ దిగ్గజాలైన యాపిల్, ఆల్ఫాబెట్ లను అధిగమించి మూడో స్థానానికి చేరింది. త్వరలోనే ఎన్విడియా కార్పొరేషన్‌ను కూడా దాటి, బంగారం తర్వాత రెండో స్థానాన్ని దక్కించుకునే దిశగా పరుగులు తీస్తోంది. తాజా గణాంకాల ప్రకారం, వెండి మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.220 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది.

మిగతా 2లో



### స్మృతి మంధాన ఖాతాలో మరో రికార్డు

**మిథాలీ రాజ్ తర్వాత రెండో స్థానం**

**మహా:** భారత మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన తన కెరీర్‌లో అరుదైన మైలురాయిని అందుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 10వేల పరుగులు పూర్తి చేసిన రెండో భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది.

మిగతా 2లో

## అసెంబ్లీని కూడా భ్రష్టు పట్టించారు

**కాంగ్రెస్‌పై హరీష్ ఫైర్**



**హైదరాబాద్, మహా :** అసెంబ్లీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి యావరేజ్‌గా 32రోజుల పాటు శాసనసభను నడిపామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2024లో 24రోజుల పాటు సభను నడిపారని గుర్తుచేశారు. ఈ ఏడాది 16రోజుల పాటు మాత్రమే సభను నడిపారని ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యావరేజ్‌గా 20రోజుల పాటు మాత్రమే సభను నడిపారని తెలిపారు. ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్ రావు మాట్లాడారు. శాసనసభను నడపడానికి రేవంత్‌రెడ్డి సర్కార్ జంకుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం అడుగుతున్న అజెండాను ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పాలమూరు ఎత్తిపోతల్లో 90టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు

మిగతా 2లో

## చర్చలో పాల్గొంటారా? వెంటనే వెళ్లిపోతారా?

**అసెంబ్లీకి కేసీఆర్ పై సర్వత్రా ఆసక్తి**

**హైదరాబాద్, మహా :** ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి రెండేళ్ళు. ఈ రెండేళ్ళలో సభలో కానీ.. అధికారిక కార్యక్రమాల్లో కానీ ఎక్కడా జరగలేదు. కేసీఆర్ కు ప్రమాదం జరిగినపుడు యశోద ఆస్పత్రికి వెళ్ళి సీఎం పరామర్శించారు. కేసీఆర్ పలు సందర్భాల్లో బయటకువచ్చినా.. రేవంత్ పేరు తీసుకుని ఎపుడూ విమర్శించలేదు. కేటీఆర్, హరీష్ లు సీఎం తీవ్ర పదజాలంతో విమర్శలు చేయగా, సీఎం కూడా అదే స్థాయిలో గులాబీనేతలపై విరుచుకుపడ్డారు. దమ్మంటే అసెంబ్లీకి రమ్మని కేసీఆర్ కు అనేకసార్లు రేవంత్ సవాల్ విసిరారు. సవాల్ స్వీకరించి.. సభలో కూర్చుని చర్చలో పాల్గొంటారా? లేక సంతకం పెట్టి వెళ్ళిపోతారా? అన్నదానిపై ఆసక్తి నెలకొంది. రెండేళ్లలో రెండుసార్లే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. మొదటిసారి గవర్నర్ ప్రసంగానికి, రెండోసారి బడ్జెట్ ప్రసంగం సమయంలో మాత్రమే అసెంబ్లీకి వచ్చారు కేసీఆర్. ఓ సారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు తప్ప అసెంబ్లీలో మాట్లాడలేదు.

**డిబేట్ లో పాల్గొంటే పొలిటికల్ హీటే...**

కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు సైతం డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డబ్బును జీతంగా తీసుకుంటున్న కేసీఆర్.. ప్రజా సమస్యలను చర్చించేందుకు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ అనేక సందర్భాల్లో ప్రశ్నిస్తూ వస్తున్నారు.

మిగతా 3లో

## పాలమూరు-రంగారెడ్డికి ఎన్నో కష్టాలు

**ఇప్పటిదాకా సగం వ్యయమే..**

**పూర్తి కావాలంటే ఇంకా 20 వేల కోట్లు**

**బీఆర్ఎస్ హయాంలో చిన్నచూపే**

పొలిటికల్ యుద్ధానికే ప్రాజెక్టు వినియోగం.. గోదావరి ప్రాజెక్టులతో పోలిస్తే నిర్లక్ష్యం

ఇప్పటిదాకా పాలమూరుకు రూ.32వేల కోట్ల ఖర్చు.. అయినా అందని నీరు

కాంగ్రెస్ హయాంలో రూ.5వేలకోట్లకు పైగా చెల్లింపులు.. దశలవారీ పూర్తికి వ్యూహం

**హైదరాబాద్, మహా :** పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటికిపుడు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనబడడం లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రకరకాల కారణాలు చెప్పి ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ప్రదర్శించగా, ఈ ప్రభుత్వంలో కూడా ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరివ్వాలంటే రాష్ట్రప్రభుత్వం సుమారు మరో రూ.25 వేల కోట్లు ఖర్చు ఉంటుందని నీటిపారుదలశాఖ

మిగతా 2లో





### ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు

- కోల్ కతా - శంషాబాద్ ఇండిగో విమానంపై లేజర్ లైట్స్ తాకిడి
- ఏడాదిలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు 30 బాంబు బెదిరింపులు

వివరాలు 2లో

### కేసీఆర్ ప్రెస్ మీట్‌లో చాదస్తం.. వైరాగ్యం తప్ప ఏమీలేదు

కేసీఆర్ పాపాత్ముడు .. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాశనం చేసింది

బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ ఫైర్



**నిజామాబాద్, మహా :** కేసీఆర్ ప్రెస్ మీట్ లో చాదస్తం, వైరాగ్యం తప్ప తనకేమి కనిపించలేదని బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను చెప్పమంటే పాత రామాయణం అంతా వినిపించారన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఇవాళ నిజామాబాద్‌లో జరిగింది. ఈకార్యక్రమంలో మాట్లాడిన అర్వింద్.. రేవంత్ రెడ్డి

మిగతా 2లో

### నెల రోజులు సభ జరపాలి

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- దుమ్మాకొట్టిన ఎమ్మెల్యేలకు రామచందర్ రావు ఫోన్

02

# స్మృతి మంధాన ఖాతాలో మరో రికార్డు

**మిథాలీ రాజ్ తర్వాత రెండో స్థానం**

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకు ఈ ఘనతను భారత క్రీడాకారిణుల్లో మిథాలీ రాజ్ మాత్రమే సాధించింది. ఆదివారం నాడు తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో స్మృతి ఈ రికార్డును నెలకొల్పింది. మ్యాచ్‌కు ముందు ఈ రికార్డుకు 27 పరుగుల దూరంలో ఉన్న ఆమె, కేవలం 20 బంతుల్లోనే ఈ మైలురాయిని దాటింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మొత్తం 48 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 80 పరుగులు చేసి అద్భుత ప్రదర్శన చేసింది. ఈ ఘనతతో స్మృతి.. మిథాలీ రాజ్, న్యూజిలాండ్ ప్లేయర్ సుజీ బేట్స్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ షార్లెట్ ఎడ్వర్డ్స్ సరసన చేరింది. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన మిథాలీ రాజ్ (10,868) రికార్డును అధిగమించే అవకాశం స్మృతికి ఉంది.

# ఆమ్రపాలికి ప్రమోషన్

**ప్రభుత్వ కార్యదర్శి హోదా**

**2010 బ్యాచ్ కు పదోన్నతులు**

**అమరావతి, మహా:** ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీ కాటా ఆమ్రపాలికి ప్రమోషన్ లభించింది. 2010 బ్యాచ్ కు చెందిన ఆమ్రపాలి ఎక్కడ పనిచేసినా తనదైన ముద్ర వేస్తుంటారు. ఇపుడు ఆమెకు ప్రభుత్వ కార్యదర్శి హోదా స్కేల్ వర్తించనుంది. ఇటీవల ఆవకాయ అమరావతి అనే కొత్త కాన్సెప్ట్ ను ప్రకటించి అమరావతి బ్రాండ్ ను ప్రమోట్ చేస్తున్నారు. ఆమ్రపాలితో పాటు మరో నలుగురు ఐఎఎస్ లకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ సీఎస్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పదోన్నతి పొందిన వారిలో చదలవాడ నాగరాణి, డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఆమ్రపాలి కాట, జె. నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు.

# ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా సురేష్ బాబు

**పెద్ద నిర్మాతల ప్యానల్ దే హవా**

**హైదరాబాద్, మహా :** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో పెద్ద నిర్మాతలు, ప్రోగెసివ్ ప్యానల్ విజయం సాధించింది. మన ప్యానల్ పేరిట చిన్న నిర్మాతలు, ప్రొగ్రెసివ్ ప్యానల్ పేరుతో పెద్ద నిర్మాతలు పోటీ పడ్డారు. ప్రొడ్యూసర్స్ సెక్టార్‌లో ప్రోగ్రెసివ్ ప్యానల్ నుంచి ఐదుగురు, మన ప్యానెల్ నుంచి ఏడుగురు ఈసీ మెంబెర్స్ గెలుపొందారు. ఓవరాల్‌గా 44 ఈసి మెంబర్స్‌లో ప్రోగ్రెసివ్ ప్యానెల్‌కు 28 ఓట్లు, మన ప్యానెల్‌కు 15 ఓట్లు రావడంతో చాంబర్ అధ్యక్ష పదవి, ఉపాధ్యక్ష పదవీ, సెక్రటరీ పదవులన్నీ ప్రోగెసివ్ ప్యానల్ పరిధిలోనే ఉండనున్నాయి. డి. సురేశ్‌బాబు అధ్యక్ష పదవిని అందుకుంటున్నారు. ఛాంబర్‌లో 3,355 మంది సభ్యులున్నారు. 3287 మందికి ఓటు వేసే అర్హత ఉంది. అయితే 40 శాతం అంటే 1417 ఓట్లు పోలయ్యాయి. ప్రొడ్యూసర్స్ సెక్టార్ నుంచి 805 ఓట్లు, స్టూడియో సెక్టార్ 66, డిస్ట్రిబ్యూటర్స్ సెక్టార్ 374, ఎగ్జిబిటర్స్ సెక్టార్ 172 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ ఎన్నికల్లో గెలిచిన నూతన కార్యవర్గం 2027 వరకు కొనసాగనుంది.

# వెండి మెరుపులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం 4.592 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో రెండో స్థానంలో ఉన్న ఎన్విడియాకు, వెండికి మధ్య కేవలం 8.1 శాతం వ్యత్యాసం మాత్రమే ఉంది. ఇక 31.598 ట్రిలియన్ డాలర్లతో బంగారం తిరుగులేని అగ్రస్థానంలో కొనసాగుతోంది. వెండి ధరల్లో చారిత్రాత్మక ర్యాలీ కారణంగా దాని విలువ అమాంతం పెరిగింది. భారత మార్కెట్లలో వెండి దూకుడు స్పష్టంగా కనిపిస్తోంది. గతేడాది డిసెంబర్ 26న రూ. 91,600గా ఉన్న కిలో వెండి ధర, ఈ ఏడాది డిసెంబర్ 26 నాటికి 153 శాతానికి పైగా పెరిగి రూ. 2,31,879కి చేరింది. ఇదే కాలంలో 10 గ్రాముల బంగారం ధర సుమారు 80 శాతం పెరిగి రూ. 77,460 నుంచి రూ. 1,39,233కు చేరుకుంది.

# పాలమూరు రంగారెడ్డికి ఎన్నో కష్టాలు



(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు తగ్గించిందని నిలదీశారు. 45 టీఎంసీలకు ఉత్తరం రాశారా? లేదా? సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల మధ్య ఈ ప్రభుత్వమే పంచాయితీ పెడుతోందని ధ్వజమెత్తారు. పాలమూరు, రంగారెడ్డి డీపీఆర్ వాపస్ వచ్చిందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికీ డీపీఆర్ ఎందుకు రీసబ్మిట్ చేయలేదు? అని నిలదీశారు. అసెంబ్లీని 45రోజుల పాటు జరపాలని గతంలో కాంగ్రెస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుత సమావేశాలు కనీసం 15రోజుల పాటు జరపాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పే లెక్కలు కాదని.. సమావేశాల కోసం తాము ఫుల్‌గా ప్రిపేర్ అయ్యామని స్పష్టం చేశారు. సభలో ప్రధాన ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన సమయం ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సభ సంప్రదాయాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# దేశ భద్రత విషయంలో రాజీ ప్రసక్తేలేదు

**ఆపరేషన్ సింధూర్ భారతీయులకు గర్వకారణం.. మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ**

(మొదటిపేజీ తరువాయి)

అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

**ఆపరేషన్ సిందూర్, దేశభక్తికి ప్రతీక**

దేశ భద్రత గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి దీటుగా మే 7న పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో కచ్చితమైన దాడులు చేసింది. మే 10న పాకిస్థాన్‌తో సైనిక ఘర్షణ ముగిసింది. ఆ సమయంలో దేశంలోని నలుమూలల నుంచి 'మా భారతి' పట్ల ప్రేమ, భక్తి వెల్లువెత్తింది. ప్రజలు తమదైన రీతిలో సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన భద్రత విషయంలో రాజీపడదని ప్రపంచానికి చాటిచెప్పాం" అని మోదీ వివరించారు.

**కుంభమేళా ఓ అద్భుతం**

దేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రధాని ప్రస్తావించారు. "ఈ ఏడాది ప్రారంభంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా ఒక అద్భుతం. అక్కడికి



తరలివచ్చిన కోట్లాదిమంది భక్తులను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. మన విశ్వాసం, సంస్కృతి, వారసత్వానికి ఇది నిదర్శనం. అలాగే సంవత్సరం చివరలో అయోధ్య రామాలయంలో జరిగిన 'ధ్వజారోహణ' కార్యక్రమం ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపింది. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు చూపించిన ఉత్సాహం అద్భుతం" అని ఆయన కొనియాడారు.

**క్రీడల్లో స్వర్ణయుగం, అమ్మాయిల జోరు**

2025లో క్రీడల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేశారు. "మన పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. మన అమ్మాయిలు మహిళల బ్లైండ్ టీ20 వరల్డ్ కప్‌లోనూ విజయం సాధించారు. ఆసియా కప్ టీ20లో మన జెండా రెపరెపలాడింది. పారా అథ్లెట్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండించారు" అని చెప్పారు.

**అంతరిక్షంలోనూ బలమైన ముద్ర వేశాం**

టెక్నాలజీలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని అన్నారు. "అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను మన యువత అందిపుచ్చుకుంటోంది" అని ప్రధాని మెచ్చుకున్నారు. దేశ ప్రజలు 'స్వదేశీ' ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని మోదీ చెప్పారు. "భారతీయుల చెమట, మన మట్టి వాసన ఉన్న వస్తువులనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. యువశక్తే భారత ప్రధాన బలం స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు చాలా బాగున్నాయి. ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోందంటే దానికి కారణం మన యువతే" అని మోదీ స్పష్టం చేశారు.

**కొత్త లక్ష్యాలతో అడుగు**

పర్యావరణ పరిరక్షణలోనూ మనం ముందున్నామని ప్రధాని తెలిపారు. "దేశంలో చీతాల సంఖ్య 2025 నాటికి 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం. ఈ ఏడాది కొన్ని చోట్ల ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా మనం ధైర్యంగా నిలబడ్డాం. 2025 మనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇప్పుడు నూతన సంకల్పం, కొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

# పాలమూరు-రంగారెడ్డికి ఎన్నో కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు లెక్కలు వేశారు. పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు కొలిక్కివచ్చినా ప్రధానపనుల్లో ఇంకా కొన్నిపెండింగ్‌లో ఉన్నాయి. ప్రధాన కాల్వలు పూర్తి సహా డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ పనులు జరగాల్సి ఉంది. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల అంచనా వ్యయం రూ.56 వేల కోట్లు కాగా ఇప్పటివరకు రూ.32వేల 67 కోట్లు ఖర్చుచేశారు. అందులో 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.26 వేల 472 కోట్లు ఖర్చు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లలో రూ.5వేల 595 కోట్లు చెల్లించారు. మిగిలిన పనులు పూర్తిచేసేందుకు మరో రూ.25వేల కోట్లు అవసరమని నీటిపారుదల శాఖ అంచనా వేసింది. ఒప్పందం ప్రకారం పెరిగిన ధరలను నిర్మాణ సంస్థలకు చెల్లించాల్సి ఉన్నందున ప్రాజెక్టు పూర్తయ్యేలోగా ఆ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అయితే మొత్తం ప్రాజెక్టును సమీక్షించిన సీఎం దశలవారీగా పూర్తిచేసేందుకు అంచనాలు రూపొందించమని మంత్రి ఉత్తమ్, అధికారులకు సూచించినట్లు తెలిసింది.

**12.3 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం**

శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 60 రోజుల్లో 90 టీఎంసీలని ఎత్తిపోసి ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకి నీరందించాలని ప్రాజెక్టు లక్ష్యంగా పెట్టుకున్నారు 2015 జూన్‌లో రూ.35వేల 200 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతిచ్చిన ప్రభుత్వం పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు, ప్రధానకాల్వ పనులని 18 ప్యాకేజీలుగా విభజించి గుత్తేదారులకి అప్పగించింది. పనులు, రిజర్వాయర్లలో ముంపు ప్రాంతంకోసం 40వేల ఎకరాలు సేకరించడం సహా 4వేల 111 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని ప్రతిపాదించారు. శ్రీశైలం నుంచి నార్లాపూర్ రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు అప్రోచ్‌ఛానల్, పంపుహౌస్‌లు రిజర్వాయర్ల నిర్మాణం కొలిక్కి వచ్చాయి. నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని మళ్లించే కాలువ పని ఇంకా పూర్తి కాలేదు. ఇదే ప్రధాన అడ్డంకిగా ఉంది. ఇప్పటికే అనేకసార్లు గడువు పొడిగించగా డిసెంబరు నాటికి



పని పూర్తిచేస్తామని చెప్పినా ఇంకా సమయంపట్టే అవకాశం ఉందని సంబంధితవర్గాలు తెలిపాయి. నార్లాపూర్ పంపుహౌస్‌లో 9 పంపులు, మోటార్లు అమర్చాల్సి ఉండగా నాలుగింటికి ట్రయల్‌రన్ చేశారు. మిగిలిన 3 పంపుహౌస్‌లలో ఒక దాంట్లో ఐదు, మరోదానిలో మూడు పంపులు అమర్చారు. నాలుగో పంపుహౌస్‌లో రెండు అమర్చడం దాదాపు పూర్తైంది. నార్లాపూర్‌ఏదుల మధ్య కాలువ పనిపూర్తయితేనే శ్రీశైలం నుంచి నీటిని మళ్లించడానికి అవకాశం ఉంటుందని తాగునీటి అవసరాలకి వినియోగించుకోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. నిధుల విడుదలలో జాప్యం వల్ల పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. అన్ని పంపుహౌస్‌లలో పూర్తిస్థాయిలో మోటార్లు, పంపులు అమర్చేందుకు మరో రెండేళ్లు పట్టే అవకాశం ఉందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొన్నాయి.

**వెంటపడితేనే...**

2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి ఈ ప్రాజెక్టుపై రూ.26,472 కోట్లు ఖర్చు చేశారు ప్రధాన పనుల్లో కొన్ని ఓదశకు రాగా, 2023 సెప్టెంబరులో అప్పటి భారాస ప్రభుత్వం ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసింది. కానీ దిగువన పనులు పెండింగ్‌లో ఉండటంతో పథకం కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా మిగిలిన పనులు అంచనావేసి నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేసేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడం, గడువు పొడిగించినా పనులుచేయనివారిపై చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ వర్గాలు సూచిస్తున్నాయి. అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితేనే పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రయోజనాలు రైతులకు అందుతాయని అభిప్రాయపడుతున్నాయి.


# నెల రోజులు సభ జరపాలి

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**డుమ్మాకొట్టిన ఎమ్మెల్యేలకు రామచందర్ రావు ఫోన్**

**హైదరాబాద్, మహా:** అసెంబ్లీ సమావేశాలను కేవలం మూడు నాలుగు రోజులకే పరిమితం చేయకుండా, కనీసం నెల రోజుల పాటు నిర్వహించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా ఏలేటి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై చర్చించే ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, ప్రజాధనాన్ని వందల కోట్ల రూపాయల ఖర్చుతో ఫుట్ బాల్ టోర్నమెంట్లు వంటి వాటికి వృథా చేస్తున్నారని విమర్శించారు. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు.

**డుమ్మాకొట్టిన ఎమ్మెల్యేలకు రామచందర్ రావు ఫోన్**

శీతాకాల అసెంబ్లి సమావేశాల్లో ప్రజాపక్షంగా బలంగా నిలబడి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి స్పష్టమైన సమాధానాలు రాబట్టాలని బీజేపీ శాసనసభాపక్షానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లి అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై అసెంబ్లీలో బలమైన స్వరం వినిపించాలన్నారు. ఈ సమావేశంలో వ్యక్తిగత కారణాలతో పాల్గొ



నలేని ఎమ్మెల్యేలతో కూడా రాంచందర్‌రావు ఫోన్‌లో మాట్లాడి సభలో వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. ప్రతీ ఎమ్మెల్యేకు సమావేశంలో చర్చించిన అంశాలపై అవగాహన కల్పించి, శాసనసభలో సమన్వయంతో పాల్గొనేలా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, గోలి మధుసూదన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. బిజెఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరుకాలేదు. అసెంబ్లీ సమావేశానికి ముందు నిర్వహించే కీలకభేటీకి రాష్ట్ర అధ్యక్షుడు, నీటిపారుదల రంగ నిపుణులు హాజరైనా ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంపై బిజెపిలో చర్చ జరుగుతోంది.


# కేసీఆర్ ప్రెస్ మీట్‌లో చాదస్తం.. వైరాగ్యం తప్ప ఏమీలేదు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం అయి రెండేళ్లు పూర్తయిందని ఈ రెండేళ్లు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్లే కేంద్ర నుంచి నిధులు రాలేకపోయాయని ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు జరగడంతో కేంద్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి నిధులు జమ చేస్తుందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు లేవని దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కలేదన్నారు. మా ఖర్మ కొద్ది బీజేపీ టైమింగ్ సరిగా లేకపోవడం వల్ల తెలంగాణలో మీరు అధికారంలోకి వచ్చారన్నారు. నూతన పాలక వర్గాలు పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఇక్కడున్న చాలా మందితో పాటు తాను కూడా గతంలో కేసీఆర్ అభిమానులమేనని చెప్పారు. నీటి అంశంలో మంచి సబ్జెక్ట్ నేర్చుకున్నప్పటికీ ఆ జ్ఞానమంతా ఆయన కుటుంబానికి రూ4050 వేల కోట్లు సంపాదించుకోవడానికి ఉపయోగించారు. కేసీఆర్ లాంటి పాపాత్ముడు నబూతో న భవిష్యత్ అని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు సంగతి కవిత చెప్పుకుంటూ రాష్ట్రమంతా తిరుగుతోందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా బీఆర్ఎస్ నాశనం చేసి ఇవాళ సూక్తులు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

# సినిమాలకు గుడ్ బై

**మహా:** తమిళ సూపర్‌స్టార్, 'తళపతి' విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో దాదాపు 90వేల మంది అభిమానుల మధ్య జరిగిన 'జన నాయగన్' చిత్ర ఆడియో విడుదల వేడుకలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. "నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే 3033 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నాను" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. "నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు" అని విజయ్ పేర్కొన్నారు.

# సభలో సవాల్

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ హయాంలోనే జగన్ సీఎంగా ఉన్న సమయంలో క్రిష్ణాజలాలు పెద్ద ఎత్తున నష్టం చేసి తరలించుకుపోయారని అసెంబ్లీలో చర్చించడంతో పాటు ప్రజాభవన్ లో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ లు ప్రజంటేషన్ కూడా ఇచ్చారు. ఆ సందర్భంలో కేసీఆర్ సభకు రాకపోగా, రాష్ట్రానికి నదీ జలాలలో న్యాయమైన వాటాను సాధించడానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ఏ శక్తులకూ తలొగ్గబోనని సీఎం రేవంత్ తేల్చిచెప్పారు. "మీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు మరియు మా ప్రభుత్వం తీసుకున్న ప్రస్తుత నిర్ణయాలను ప్రత్యేక సమావేశంలో చర్చిద్దాం అని ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో సవాల్ చేశారు. తెలంగాణలోని కృష్ణా ఆయకట్టుకు డెత్ వారెంట్ రాయడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి ప్రయత్నం చేసింది. వారు కృష్ణా నుండి హైదరాబాద్‌కు తాగు నీటిని అందించి ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది,. జూరాల ప్రాజెక్టు నుండి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి నీటిని మళ్లించినట్లయితే, ఆంధ్రప్రదేశ్‌కు కొత్త ప్రాజెక్టును చేపట్టే అవకాశం ఉండేది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం వాదిస్తోంది. బిఆర్ఎస్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌తో రాజీపడి, పెద్ద ఎత్తున నీటి మళ్లింపు, ఇంజనీరింగ్ వైఫల్యాలు మరియు ఆర్థిక దుర్వినియోగానికి అనుమతించడం ద్వారా తెలంగాణ దీర్ఘకాలిక ప్రయోజనాలకు ద్రోహం చేసిందని ప్రభుత్వం మండిపడుతోంది. ఈ క్రమంలో అసెంబ్లీపై ఆసక్తి నెలకొంది. కాగా ప్రాజెక్టులపై ఈనెల 30 లేదా 31న అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇవ్వనుండగా, గతంలో కేసీఆర్ అనుసరించిన పద్ధతినే ఫాలో కానుంది. గతంలో కేసీఆర్ కాళేశ్వరంపై సభలో పీపీటీ ఇవ్వగా, కాంగ్రెస్ కు ఛాన్స్ ఇవ్వకపోవడంతో ఉత్తమ్ కుమార్ రెడ్డి రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో కాంగ్రెస్ ప్రాజెక్టులపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఇపుడు తమకు కూడా పీపీటీ అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ కోరుతుండడంపై విమర్శలు వినపడుతున్నాయి.

# నెల రోజులు సభ జరపాలి

**బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**డుమ్మాకొట్టిన ఎమ్మెల్యేలకు రామచందర్ రావు ఫోన్**

**హైదరాబాద్, మహా:** అసెంబ్లీ సమావేశాలను కేవలం మూడు నాలుగు రోజులకే పరిమితం చేయకుండా, కనీసం నెల రోజుల పాటు నిర్వహించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా ఏలేటి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై చర్చించే ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, ప్రజాధనాన్ని వందల కోట్ల రూపాయల ఖర్చుతో ఫుట్ బాల్ టోర్నమెంట్లు వంటి వాటికి వృథా చేస్తున్నారని విమర్శించారు. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు.

**డుమ్మాకొట్టిన ఎమ్మెల్యేలకు రామచందర్ రావు ఫోన్**

శీతాకాల అసెంబ్లి సమావేశాల్లో ప్రజాపక్షంగా బలంగా నిలబడి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి స్పష్టమైన సమాధానాలు రాబట్టాలని బీజేపీ శాసనసభాపక్షానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లి అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై అసెంబ్లీలో బలమైన స్వరం వినిపించాలన్నారు. ఈ సమావేశంలో వ్యక్తిగత కారణాలతో పాల్గొనలేని ఎమ్మెల్యేలతో కూడా రాంచందర్‌రావు ఫోన్‌లో మాట్లాడి సభలో వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. ప్రతీ ఎమ్మెల్యేకు సమావేశంలో చర్చించిన అంశాలపై అవగాహన కల్పించి, శాసనసభలో సమన్వయంతో పాల్గొనేలా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, గోలి మధుసూదన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. బిజెఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరుకాలేదు. అసెంబ్లీ సమావేశానికి ముందు నిర్వహించే కీలకభేటీకి రాష్ట్ర అధ్యక్షుడు, నీటిపారుదల రంగ నిపుణులు హాజరైనా ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంపై బిజెపిలో చర్చ జరుగుతోంది.



# చెంచుల నివాసాలకు కవిత

**అచ్చంపేటలో జనంబాట**

**అచ్చంపేట, మహా :** జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అప్పాపూర్ చెంచు పెంటను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా చెంచు పెంటలోని చెంచుల నివాసాలకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నల్లమల అడవిలో వారి జీవన విధానం.. అత్యవసర సమయాల్లో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెంచులకు నూతన వస్త్రాలు పెట్టారు.. చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు

**కోల్ కతా - శంషాబాద్ ఇండిగో విమానంపై లేజర్ లైట్స్ తాకిడి**

**ఏడాదిలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు 30 బాంబు బెదిరింపులు**

**రాజేంద్రనగర్ మహా ;** ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఆదివారం కొచ్చి జెడ్డా నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తున్న ఇండిగో విమానాలకు ఆర్డీఎక్స్ పెట్టినట్లు గుర్తు తెలియని అగంతకుడి నుంచి మెయిల్ వచ్చింది. దీంతో ఎయిర్పోర్ట్ భద్రత బలగాలు అప్రమత్తమై బాంబ్స్ క్యాడ్స్, డాగ్స్ క్యాడ్స్ లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సంవత్సరం లోనే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానాలకు 30 పైగా బాంబు బెదిరింపులు వచ్చాయని ఎయిర్ పోర్ట్ అధికారులు నిర్ధారించారు. అగంతకులు ఎవరు ఎక్కడి నుంచి మెయిల్స్ వస్తున్నాయి అనే కోణంలో దర్యాప్తులో అధికారులు ఆరా తీస్తున్నారు. కోల్ కతా శంషాబాద్ ఇండిగో విమానానికి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు కొద్ది దూరంలో లేజర్ లైట్ లు తాకియి. దీంతో ఇండిగో పైలెట్ ఏ టి సి అధికారులకు ఫిర్యాదు చేశాడు. లేజర్ లైట్ ల తాకిడి ఎక్కువ కావడంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో క్షేమంగా ల్యాండ్ అయింది.





## మహిళల ఆత్మగౌరవం నిలిపేలా ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఆమనగల్లు, మహా:** మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని కడ్తాల మండలం ఎక్వాయిపల్లి సర్పంచ్ పాలకూర్ల కర్ణాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రామ పాలకవర్గంతో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్టి లక్ష్మీ, సీనియర్ నేత సుమన్,వార్డు సభ్యులు రాజశేఖర్ నాయక్,దీపక్, ఇందిరమ్మ,మమత,రాములు,వెంకటేష్,నాయకులు రమేష్,చోట,లక్ష్మణ్,శ్రీశైలం , మల్లేష్తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ చట్టం పేదల జీవనాధారం

- గాంధీజీ ఆశయాలను అవమానిస్తున్న బీజేపీ ప్రభుత్వం
- పిసిసి కార్యవర్గ సభ్యులు - శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు, మహా:** బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీమహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజిఎన్ఆర్ఈజిఏ పేరును తొలగించి వికసిత్ భారత్ రామ్ జీ పేరుగా మార్చాడాన్ని, చట్టంలోని పేదల హక్కులకు భంగం కలిగించే కొన్ని అంశాలను మార్పు చేయాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు నిరసనగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం ముందు బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనేది కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు అందించిన చారిత్రక సంక్షేమ పథకమన్నారు. కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఈ చట్టాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును చట్టం నుంచి తొలగించడం అనేది గాంధీజీ ఆశయాలను అవమానించడమే కాకుండా పేదల హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో నిధులు తగ్గించడం, నిబంధనలు మార్చడం ద్వారా కూలీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడి ఈ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సర్పంచ్ బిక్షపతి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ విష్ణు, నాయకులు బ్రహ్మచారి, సత్యం యాదవ్, జహంగీర్ అలీ, చెందోజి, యాదయ్య, జాంగిర్ బాబా, శంకర్, రామకృష్ణ, శ్రీను, బిక్కు నాయక్, సత్యం, కృష్ణ, పత్య నాయక్, చెన్నయ్య, లకుపతి నాయక్, మంకీ మహేష్, రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల యూత్ అధ్యక్షులు బోసు రవి, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, రాజేందర్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, మహేష్, రవి, లక్ష్మణ్, నరేష్, సత్తయ్య, జంగయ్య, మరియు నూతన సర్పంచులు, వార్డు సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



# పిజెఆర్‌కు నివాళి

**హైదరాబాద్, మహా:** దివంగత నేత పి. జనార్ధన్ రెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్ లో ఘన నివాళులు అర్పించారు. పేదల పక్షపాతిగా, సామాన్యుడి గొంతుకగా పీజేఆర్ చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అని మహేష్ గౌడ్ అన్నారు. ఆయన ఆశయ సాధనలో ముందడుగు వేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. పిజెఆర్ తనయ విజయారెడ్డి, మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, కాంగ్రెస్ నేత రోహిణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలో ఇచ్చిన వాగ్దానాలు

### సొంత నిధులతో పనులు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ మండలం మదనపల్లి పాత తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచి ఒక్కొక్కటిగా వాగ్దానాలను నెరవేరుస్తున్న వంకడావత్ నీలా మోహన్ నాయక్ ఆదివారం గ్రామంలో సొంత నిధులతో హనుమాన్ దేవాలయం, సేవాలాల్ మహారాజ్ దేవాలయాలకు ప్రహరీ గోడల నిర్మాణ పనులు ప్రారంభించారు. సర్పంచ్ ఎన్నికలు గెలిచాక నీలా మోహన్ నాయక్ వాగ్దానాలు నెరవేరుస్తూ మదనపల్లి పాత తండా గ్రామంలో దేవాలయాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణలు మొదలుపెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు మోహన్ నాయక్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భారతదేశ ఆత్మకు గొంతుక

### రాహుల్ గాంధీ

**ఢిల్లీ, మహా :** కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. ఢిల్లీలోని ఇందిరాభవన్ లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. "భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు.

# ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం..

### 10 లక్షల వరకు నష్టం..



**రాజేంద్రనగర్, మహా ;** మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టాటా నగర్ లో ఆదివారం ఉదయం ప్లాస్టిక్ పరిశ్రమలోభారీ అగ్ని ప్రమాదం జరిగింది. దాన తయారయ్యే ప్లాస్టిక్ పరిశ్రమ లో ఒక్క సారిగా ఉదయంపూట మంటలు చెలరేగాయి. ఆదివారం కావడంతో పరిశ్రమలో పనిచేసే మనుషులు ఏవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దట్టంగా అలుముకున పొగతో పలు బస్తీ వాసులు ఇబ్బంది పడ్డారు. సకాలంలో ఫైర్ ఇంజన్లు రావడంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారుగా 10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండల కేంద్రాలు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలన్ని పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గ్రామాలు, పట్టణాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ అని, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేలా నాయకులు, కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యంఎ ఖలీల్ ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

# 25 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు

**ఆమనగల్లు, మహా:** కడ్తాల్ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో 19992000లో పదవ తరగతిలో కలిసి చదువుకున్న వారంతా ఒకే వేదికపై కలుసుకొని తమ చిన్ననాటి ఛేదు, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రామనాథం, శ్రీనివాస్, సురేశ్న, నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన బాల్య మిత్రుడు సేవ్య నాయక్ను సన్మానించారు..అజ్గర్ అలి, శ్రీనివాస్, రమేష్ గౌడ్, రామకృష్ణ, సేవ్య నాయక్, వసంత కృష్ణ, స్వప్న, అనురాధ, మంగమ్మ,కవిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973 75 సంవత్సరంలో చదువుకున్న ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఆమనగల్లు మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో బిల్లా కంటి ప్రకాష్ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరుపుకున్నారు ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న అప్పటి విద్యార్థులంతా ఒకచోట కలిశారు విద్యార్థులంతా 50 సంవత్సరాల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాత రోజులు నెమరు వేసుకున్నారు ఈ సందర్భంగా బిల్లా కంటి ప్రకాష్ శ్రీదేవి లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# చర్చలో పాల్గొంటారా? వెంటనే వెళ్లిపోతారా?

### అసెంబ్లీకి కేసీఆర్ పై సర్వత్రా ఆసక్తి

(మొదటిపేజీ తరువాయి)

ఈ క్రమంలో కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారనే అంశంపై హాట్ డిస్కషన్‌గా మారింది. కేసీఆర్ అసెంబ్లీ వచ్చినా.. చర్చలో పాల్గొంటారా? లేక సంతకం పెట్టి వెళ్లిపోతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమావేశాలో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై, ప్రాజెక్టుల అంశంపై చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు సైతం ఇదే అంశంపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు అసెంబ్లీలో సీన్ వేరే లెవల్‌లో ఉండనుందని అందరూ భావిస్తున్నారు. నిజంగానే కేసీఆర్ ఈ డిబేట్ లో పాల్గొంటే.. అసెంబ్లీ హాట్ హాట్ కామెంట్స్‌తో ధూంధాంగా ఉంటుందని భావిస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోతే.. కాంగ్రెస్ పార్టీకి మరో ఆయుధం చిక్కినట్లవుతుందని చెబుతున్నారు. మరి కేసీఆర్ సభకు వచ్చి.. చర్చలో పాల్గొంటారా? లేక ఎప్పటిలాగే సంతకం పెట్టి వెళ్లిపోతారా? అనేది ఆసక్తికరంగా మారింది.

# క్రీడల వల్ల ఐక్యత సేవాభావం పెరుగుతుంది

### మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



**మందమర్రి, మహా :** క్రీడల వల్ల స్నేహభావం ఐక్యత పెరుగుతుందని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, తెలుగుదేశం పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గం మాజీ అధ్యక్షులు బి సంజయ్ కుమార్ లు అన్నారు. ఆదివారం మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో స్థానిక క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడకు మంచి గుర్తింపు ఉందని అన్నారు. స్థానికంగా ఆటను ఆడటం వల్ల క్రీడా నైపుణ్యం తో పాటు మెలకువలు పెరుగుతాయని వెల్లడించారు. క్రీడా ప్రదర్శన విషయంలో గెలుపు ఓటమును సహజమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో క్రీడను ప్రదర్శించి క్రికెట్లో రాణించాలని వారు కోరారు. తద్వారా మంచిర్యాల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు టీమ్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడల వల్ల ఐక్యత సేవాభావం పెరుగుతుంది
మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



మందమర్రి, మహా : క్రీడల వల్ల స్నేహభావం ఐక్యత పెరుగుతుందని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, తెలుగుదేశం పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గం మాజీ అధ్యక్షులు బి సంజయ్ కుమార్ లు అన్నారు. ఆదివారం మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో స్థానిక క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడకు మంచి గుర్తింపు ఉందని అన్నారు. స్థానికంగా ఆటను ఆడటం వల్ల క్రీడా నైపుణ్యం తో పాటు మెలకువలు పెరుగుతాయని వెల్లడించారు. క్రీడా ప్రదర్శన విషయంలో గెలుపు ఓటమును సహజమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో క్రీడను ప్రదర్శించి క్రికెట్లో రాణించాలని వారు కోరారు. తద్వారా మంచిర్యాల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు టీమ్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనగామలో బీఆర్ఎస్‌ను ఢీకొట్టే

# దమ్ము కాంగ్రెస్‌కు లేదు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**జనగామ, మహా :** జనగామ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. తామే ఎక్కువ స్థానాలు గెలుచుకున్నామని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. జనగామలో బీఆర్ఎస్‌ను ఢీకొట్టే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో 8 మండలాల్లో నర్మెట 17 జీపీలకు 10 బీఆర్ఎస్, తరిగొప్పుల 15 జీపీలకు ఆరు, జనగామ 21 జీపీలకు 11, కొమరవెల్లి 11 జీపీలకు 7, మద్దూర్ 11 జీపీ లకు 7, దులిమిట్ట 11 జీపీలకు ఏడు, మొత్తం 73 జీపీల సర్పంచ్ అభ్యర్థులు బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కనీసం సొంత గ్రామంలో సర్పంచ్‌ను సైతం మెజార్టీ తెచ్చుకోని దౌర్భాగ్య పరిస్థితి అని ఆరోపించారు. రాబోవు జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్ది సిద్ధులు, మాజీ కౌన్సిలర్ ప్రేమలత రెడ్డి, కొత్త సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# కొత్త సంవత్సరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### రోడ్లపై మద్యం, డీజేలు సౌండ్స్ పెడితే కఠిన చర్యలు తప్పవు

### మందమర్రి ఎస్సై రాజశేఖర్ వెల్లడి




**మందమర్రి, మహా :** 2026 కొత్త సంవత్సరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత ఉత్సాహం పేరుతో చేసే విన్యాసాలు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. డిసెంబర్ 31 సాయంత్రం నుంచే మందమర్రి పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్సై రాజశేఖర్ స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలితే ఏమాత్రం ఉపేక్షించకుండా అక్కడికక్కడే వాహనాలను జప్తు చేస్తామని, డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దాలతో ఇరుగుపొరుగు వారికి, వృద్ధులకు, రోగులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారుల పైన మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు. యువత బైక్‌లపై రేసింగ్‌లు చేయడం, సైలెన్సర్లు తొలగించి అతి వేగంగా ప్రయాణించడం వంటివి చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## ఖమ్మంలో నిర్వహించు శత జయంతి

# వేడుకలకు తరలిరావాలి

### రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కలవేని శంకర్




**మంచిర్యాల, మహా :** జనవరి 18న ఖమ్మం జిల్లాలో నిర్వహించు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కలవేని శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతుందని అన్నారు. ఈ క్రమంలో పేద బడుగు, బలహీన, వర్గాల అభ్యున్నతి కొరకు పార్టీ నేతలు రక్తం చిందించారని స్పష్టం చేశారు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నాలుగు పాదాలపై నడుస్తుందని చెప్పుతున్న బిజెపి ప్రభుత్వం నిరంకుశ, నియంత పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన నుండి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అధాని, అంబానీలకు అప్పగించేందుకు ప్రధాని తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. కుల మతాలను రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ మతవాది తత్వాన్ని బలవంతంగా ప్రజలకు రుద్దేయత్నంలో భాజాపా ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఆదివాసిలను అడవిలో నుండి తరలించేందుకు ఆపరేషన్ కగార్ ను మొదలుపెట్టి నరమేధాన్ని సృష్టిస్తుందని ఆరోపించారు. ఈ సభలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రామడుగు లక్ష్మణ్, దాగం మల్లేష్, మేకల దాసు, ఇప్ప కాయల లింగయ్య, రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కామెర దుర్గరాజ్ చాడ మహేందర్ రెడ్డి, వనం సత్యం తదితరులు ఉన్నారు.

# స్వర్ణగిరి క్షేత్రంలో ధనుర్మాస శోభ



**యాదాద్రి :** యాదాద్రి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ధనుర్మాసోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఈ నెల 30న జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామివారికి సుప్రభాత సేవ, అనంతరం సహస్రనామార్చన ఘనంగా జరిగాయి. లోక కళ్యాణార్థం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని స్వర్ణాభరణాలు, రంగురంగుల పుష్పమాలలతో సుందరంగా అలంకరించారు. ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుదీరినట్లుగా భావించే గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. మరోవైపు, భూదేవి అంశగా వెలసిన శ్రీ ఆండాళ్ అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి చీర సారెలను తిరుమాడ వీధుల్లో ఊరేగించి సమర్పించారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు, తాగునీరు మరియు ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

మహా పత్రిక
తెలుగు
సోమవారం, హైదరాబాద్ | 29-12-2025



# మనువాదంపై తాత్త్విక యుద్ధం
# కోయి కవిత్వం



సిగ్గుగా ఉంది. లజ్జ వెంటాడుతోంది. నా నోటి నుంచి ఎన్ని వేల సార్లు వచ్చిన ఆ మాట నిద్ర పట్టనీయడం లేదు. ఎంత అహంకారం నాది. ఎంత అభిజాత్యం నాది. ఆ మాట వాడిన అనేకానేక మందిలో నేనూ ఒకడిని అయినందుకు "కోయీ" నా శిరసు వొంచి ప్రణమిల్లుతున్నాను. నన్ను నిలువునా.. ఖండ ఖండాలుగా కోసేందుకు కవిత్వ కత్తి అయినందుకు నీ కాలికి గండపెండేరం తొడిగి ఆ పాపాన్ని తొలగించు కోవాలనుకుంటున్నాను. ఏమన్నావూ..

"అడ్డమైన పతోడికి
నా మీద కోసం వచ్చినప్పుడల్లా
అభం శుభం తెలియని అమ్మ
హఠాత్తుగా లంజవుతుంది"... ఇక్కడే గుండె గుభేలున పేలింది. కుల పితృస్వామ్య సమాజంలో ప్రాబల్య వర్గం వారు ఒక దళితుడిని నిందించే సందర్భంలో ఆ తిట్టు అతనితో పాటు అతని తల్లి మనసును కూడా ఛిద్రం చేసేవిధంగా ఉంటుంది. ఇదే విషయాన్ని ఇక్కడ కవి పరమ ఆర్ద్రంగా అభివ్యక్తీకరించాడు ఆ పదం వాడడం వెనుక ఎంత దుర్మార్గం ఉందో కోయి కోటేశ్వర రావుని చదివిన తర్వాత తెలుసుకున్నాను.

ఈ మధ్య నాగస్వరం అన్నా... తెలంగాణ ఉద్యమ సమయంలో కావడి కుండలు అని పిలుపు ఇచ్చినా, కాకి నేపథ్యంగా కృష్ణధ్వజ సంకలనం తెచ్చినా కోటేశ్వర రావు తన అడుగుజాడల్ని మాత్రం వీడలేదు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పుట్టిన దళిత అగ్ని కణాల్లో ఓ నిప్పు కణిక కోయి కోటేశ్వర రావు. వారి ఆవేదనని, వారి అస్తిత్వాన్ని, వారి ఆవేశాన్ని, వారి ప్రశ్నలని సమాజంపై విసిరిన కవుల్లో కోయి కోటేశ్వర రావు అగ్రభాగంలోనే ఉన్నారు. ఉంటారు. ఎలదేటి పాటలన్నీ ఇంచుమించు సరిసాటి. ఈ "కోయి"ల గానమే వాటికి భిన్నం. దళిత, స్త్రీవాదాల జమిలిగా రాసిన కవి బహుశా నాకు కోయి కోటేశ్వర రావు ఒక్కరే కనిపించారు. ఇంకా ఉన్నారేమో..! నాకు తెలియకపోవడం నా తప్పు.

"ఆడతనం అంటరానితనాల నడుమ
అమ్మ రోకలి బండ కింద చితికిన
దోసబద్దయి రోదిస్తుంది" అంటూ ఆ రెండు వాదాలకు మధ్య ఉన్న ఓ రేఖను చెరిపేసాడు ఈ కవి. తన కుటుంబ సభ్యులందరిపై కవిత్వం రాసిన కోయి ఏ సందర్భంలో ఆగ్రహం ప్రకటించాలో, ఏ సందర్భంలో అనురాగం చూపాలో తన కవిత్వంలో చూపించారు.

"ఎల్లమ్మ జాతరలో చిందేసి ఆడి
దోసెళ్లతో చిరునవ్వుల్ని ఎదజల్లే
చండాలుడి గురించి...
పోటెత్తిన సముద్రుడినై చాటింపు ఎస్తాను" అంటూ తండ్రి గురించి రాసిన కొత్త చెప్పులు కవితలో ఆగ్రహించిన కోయి తన కూతురు గురించి రాసినప్పుడు మాత్రం చిక్కని కవిత్వమయ్యాడు.

"తొలిసారి చీరగట్టుకుని
చెంతకు చేరిన మా అమ్మాయిని
తడి చూపులతో కౌగలించుకున్నప్పుడు
మనసు తోట నిండా
మా అమ్మ వాసన " అన్నాడు. ఎంత బాగుంది ఈ పాదం. ఇది కూతురున్న ప్రతి తండ్రికి ఎదురైన అనుభవమే. సంస్కృత కళాశాలలో చదువుకున్న ప్రభావం కోయి కోటేశ్వర రావు మీద చాలానే ఉంది. కానీ తన మూలాలను మరచిపోని స్వభావమే ఆయన్ని కవిగా నిలబెట్టింది. ముఖ్యంగా భాష విషయంలో కోయి తన మూలాల నుంచి కాసింత కూడా ఎడం జరగలేదు. దానికి ఆయన కవిత్వంలో ఎన్నో ఉదాహరణలున్నాయి. దోసిళ్లతో చిరునవ్వుల్ని "ఎదజల్లె" అన్నా... చాటింపు "ఎస్తాను" అన్నా అది అతని మాతృభాష.

ఎన్నికల సమయంలో ప్రతి రోజూ కవిత్వం రాసే అవకాశం జర్నలిస్టులకే ఎక్కువగా ఉంటుంది. ఓ జర్నలిస్టుగా నాకు అది అనుభవమే. కవులు రాయచ్చు కానీ... జర్నలిజంలో ఉన్న వారికి ఎక్కువ అవకాశాలుంటాయి. కోయి కోటేశ్వర రావు విషయంలో ఇది భిన్నం. అధ్యాపక వృత్తిలో ఉండి ఎన్నికల సమయంలో ఓటరన్న శతకం రాసింది ఈ కవే. ఈ తరహా కవిత్వాన్ని పెద్దగా ఆస్వాదించే అవకాశాలు ఉండవు. ఈ కవిత్వాన్ని నేటి తెలుగు సినిమాలుగా పరిగణించవచ్చు. ఆ సినిమా ఆరోజే ఉంటుంది. కానీ కోయి కోటేశ్వర రావు రాసిన ఓటరన్న శతకం ఏ ఎన్నికల సమయంలోనైనా చదువుకుని ఆనందించే మాయాబజార్, గుండమ్మ కథ వంటి మధురమైన చిత్రాల్లాంటిది. ఈ శతకంలో ఓటరు బాధ్యతని గుర్తు చేయడమే కాదు.. ఓటు విలువని, రాజకీయ పార్టీల వ్యవహార శైలిని వ్యంగ్యంగా రాసారు కోయి కోటేశ్వర రావు. నిజానికి ప్రభుత్వ ఉద్యోగంలో.. అదీ ఓ ప్రతిష్ఠాత్మకమైన కళాశాలలో పని చేస్తున్న కోయి కోటేశ్వర రావు చాలా అంటే చాలా ధైర్యంతో చేసిన పనిగానే నాకు కనిపించింది. పత్రికల్లో పని చేసే వారు ఇలా ఎన్నికల కవిత్వం రాస్తే వారి జీవికకు వచ్చిన ప్రమాదం ఏమీ ఉండదు. మహా అయితే, మరీ ఒత్తిళ్లు వస్తే ఆ కవిత్వాన్ని అచ్చు వేయడం ఆపేస్తారు. ఇక్కడ అలా కాదు... ఎన్నికల అనంతరం వచ్చే ఏలికలకు కోసం వస్తే జీవికలపైనే దాని ప్రభావం పడుతుంది. అయినా అలాంటి వాటికి వెరవకుండా వ్యంగ్యాస్త్రాలతో కవిత్వం రాసారు కోయి కోటేశ్వర రావు. ఈ శతకంలో ఓ పద్యం

"ఉచిత సేవలను వచియించు నాయకుల్
పదవి పొందగానే పెదవి విరుచు
గతము మరచిపోవు గజనీలు మనకేల
ఉన్నమాట వినర! ఓ ఓటరన్నా" ఇలా ఎన్నికల ముందు రాస్తే అధికారంలోకి వచ్చిన వాళ్లు ఊరుకుంటారా.! దీన్నే ధైర్యం అన్నాను. అంతే కాదు... ఈ అతి పెద్ద ప్రజాస్వామ్యంలో ఓ కవిగా, సాహితీవేత్తగా కర్తవ్య నిర్వహణ అని కూడా అనుకోవచ్చు. ఈ శతకంలోనే మరో పద్యంలో "ఓటు కూడా మనకు ' ఏటీఎం' సుఖమిచ్చు" అన్నారు. ఓటును అమ్ముకోవడం అనే తీరును ఇంత వ్యంగ్యంగా చెప్పడం ప్రజల్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించిన వారికే సాధ్యం. కవిత్వం రాసేసి మన పని చేసేసాం అనుకునే వారిలా కాకుండా తొలితరం దళిత పద్య కవుల గురించి ఇప్పుడు మనకు చెబుతున్న వారు ఎవరైనా ఉన్నారంటే అది కోయి ఒక్కరే అనిపిస్తుంది. కోయి కోటేశ్వర రావు రాసిన కవిత్వం పూల పరిమళం అయితే... ఆయన కవిత్వ కార్యకత్వం పూల పందిరిల తీగ. నిరంతరం పరిమళిస్తూనే ఉంటుంది.

- ముక్కామల చక్రధర్, 99120 19929

( కోయి కోటేశ్వర రావు ఇటీవల త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కారం స్వీకరించిన సందర్భంగా...)

**రచనలకు ఆహ్వానం**
సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు మొదలైనవి..
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com.whatsapp 9247580946

# అణచి పెట్టుకున్న గొంతులో నుండి
# ఉవ్వెత్తున ఎగసిన కేక

తన అక్షరాల వాసన తనకంటే ముందే పోలీస్ జాగిలాలకు తెలిసిపోయి టెర్రరిస్టులను వేటాడటానికి వచ్చినట్టు పోలీసులు తనను వేటాడానికి వచ్చేస్తున్నారని అతడు గర్వంగా చెప్తాడు . అప్పుడప్పుడు తన పద్యాన్ని ఎక్కడ పెట్టాడో తెలియక తన ఆఫీస్ గదిని కూలంకషంగా వెతికి , నా పద్యం మీ దగ్గర ఏమైనా ఉన్నదా ? అని నెరుడా ని, అమీ చాయ్ ని, రిల్కే ని అమాయకంగా అడుగుతాడు . ఒక్క క్షణం ఆగండి ! ఈ శవ యాత్రలో నన్నూ భుజం కలపనీయండి . ఈ శవం నేను నివసిస్తున్న నగరానిది అని గడుసుగా ప్రకటిస్తాడు . తన ప్రేయసి పేరును పువ్వులోని ప్రతి రేకు మీదా రాసి , పువ్వు వాడిపోయినా ప్రేయసి పేరు పరిమళంగా అంతటా వ్యాపిస్తుందని సంబరపడతాడు

**ఎవరతడు ?**

జయంత్ పర్మార్ . తొలి ఉర్దూ దళిత కవి . అతడి మాతృభాష గుజరాతీ . ఉర్దూ ను స్వయంగా నేర్చుకుని , నైపుణ్యం సాధించి నేర్చుకున్న భాష ఉర్దూ లోనూ , మాతృభాష గుజరాతీలోనూ ఉధృతంగా కవిత్వం రాస్తున్న ద్విభాషా కవి . ఆంగ్లం లోకి విస్తృతంగా అనువదించబడి భాషా సరిహద్దులు చెరిపివేసి విశ్వ కవిత్వ ప్రేమికులను అలరిస్తున్న కవి తన వయసు వాళ్ళందరూ గాలిపటాలు ఎగురవేస్తూ బంగారు బాల్యాన్ని ఒక మధుర జ్ఞాపకంగా మలచుకుంటున్న తరుణంలో అతడు మట్టి గోడల మీద బొగ్గు తో పెయింటింగ్ వేయడం మొదలు పెట్టాడు . పక్కనే ఉన్న మసీదు లో నుండి లయబద్ధంగా వినిపించే నమాజ్ లోని తెలియని , అలౌకిక సౌందర్యానికి ఆకర్షితుడు అయ్యాడు . ఆ నమాజ్ లోని లయ అతడి శరీరం లోని నరనరాన జీర్ణించుకుని పోయింది . రంజాన్ రోజులలో రాత్రిపూట జరిగే ఖవాలీ కార్యక్రమాలు , ప్రతి గురువారం నాడూ జైపూర్ నుండి వచ్చిన నాసిర్ అనే ఫకీర్ ఆలపించిన మీర్ గజల్స్ అతడిలో ఉర్దూ పట్ల ఆసక్తిని రేకెత్తించాయి మాతృభాషను కాదని ఉర్దూ ను స్వయంగా ఏ గురువు సహాయమూ లేకుండా నేర్చుకున్నాడు . చిన్నపటినుండీ వున్న పెయింటింగ్ చేసే అలవాటు తో పాటు , మసీద్ గోడల మీద అందంగా రాసిన ఖురాన్ సూక్తులను చూసిన అనుభవంతో కాలిగ్రఫీ నేర్చుకున్నాడు . దళిత కుటుంబం లో పుట్టిన అతడు అనుభవించిన వివక్ష సామాన్యమైనదేమీ కాదు . దప్పిక తీర్చుకోవడానికి నల్లా తిప్పి దోసిలి పట్టి నీరు తాగుతుంటే వీపు మీద పడిన దెబ్బలు మొదలు అడుగుఅడుగునా కనిపించి గోరంత , కనిపించకుండా కొండంత అనుభవించిన వివక్ష అతడి హృదయం లో దుఃఖపు కొండలా పేర్కొని పోయింది .

జయంత్ పర్మార్ స్వయంగా చెప్పుకున్నట్టు The diction of my poetry was absurd some where, surreal somewhere or sometimes of a language of a common man or sometimes that of abuses. This is the reason why my dalit poetry was thrown out in the editor's waste paper basket. Though that is what I had inherited as thestyle of language from my surroundings. అతడి భాష అతడి నిత్య జీవన వ్యవహారం లో నుండి రూపు దిద్దుకుంది .

అది ఒక్కొక్క సారి చాలా సరళంగా ఉంటుంది . ఒక్కొక్కసారి చాలా అధివాస్తవికంగా ఉంటుంది . మరొక్క సారి చాలా అరాచకంగా ఉంటుంది . ప్రతి మనిషీ తన నిత్య జీవితం లో భాషను ఆయా రూపాలలో వాడుతున్న వారే . ఏ అలజడి లేకుండా , అంతా సాఫీగా వున్నపుడు మనిషి భాష సరళంగా ఉంటుంది . కోపోద్రిక్తుడు అయినప్పుడు భాష ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరుష పదజాలాన్ని సంతరించుకుంటుంది .దుఃఖంలో కూరుకుపోయినప్పుడు మనిషి భాష మరొకలా ఉంటుంది . ఆ భాషోద్వేగాలు , భావోద్వేగాలు అన్నీ జయంత్ తన కవిత్వం లోకి తీసుకుని వచ్చాడు . అతడి కవిత్వమే అతడి భాష . అతడి భాషే అతడి కవిత్వం . ఉదాహరణకి ఈ రెండు చిన్ని పద్యాలు చూడండి

**1**
**నీ పేరు**

ఈ పువ్వు లోని ప్రతి రేకు మీదా
నా వేళ్ళతో స్వయంగా
నీ పేరు రాస్తాను .

పువ్వు వాడిపోతుంది
కానీ నీ పేరు పరిమళమై
ప్రతిచోటా వ్యాపిస్తుంది

**2**
**నగరం**

ఒక్క క్షణంలో
అతడు నెత్తుటి నదిలో పడిపోయాడు
అరచేతుల సహాయం తో
అతడు అతికష్టం మీద మెల్లగా లేచాడు
ఇంకా
అతడి చెక్కిళ్ళ నుండీ
నుదుటి నుండీ

నెత్తురు కారుతూనే వుంది

అతడి ఒక చేయి జోలె లో వుంది
ఒక కాలు నెత్తురోడుతూ వుంది
ఊతకర్రల సహాయం తో
వెన్నెముక ను నిటారుగా చేసి
నిలబడటానికి ప్రయత్నం చేస్తున్నాడు

మొదటి కవిత చాలా సరళంగా వుంది . రెండవ కవితలో కొంత సర్రియలిజమూ , మరికొంత అబ్సర్డిటీ వుంది . రెండు కవితలూ ఒకే మానసిక స్థితి లో రాసినవి కావు . ఒకే విషయాన్ని చెప్పేవి కావు . మొదటి ప్రేమ అయితే మరొకటి నగర జీవితం లోని బీభత్సము . రెండింటికీ స్థానం మనిషి హృదయమే . రెండింటికీ ఔట్లెట్ కవిత్వమే . మనిషి ఎంత వైవిధ్య భరితంగా ఉంటాడో జయంత్ కవిత్వమూ అంతే వైవిధ్యభరితంగా ఉంటుంది

పాష్ , మన తెలుగు చెరబండ రాజు , లాంగ్ స్టెన్ హ్యూస్ , మయా యాంజిలో , అన్నా అఖిమ్ టోవా , నామ్ దేవ్ దస్సాల్ , యశ్వంత్ మనోహర్ ఇలా వీళ్లందరి కవిత్వమూ నాలోలోపల జీరించుకుని పోయింది అంటాడు జయంత్ కృతజ్ఞత వ్యక్తపరుస్తూ తన కవిత్వం లోని భాషను , తానూ ఎన్నుకునే పదబంధాలు , పదచిత్రాలను ఎలా కవిత్వం లోకి తీసుకుంటాడో చెప్తూ జీవితానికీ , సత్యానికీ దూరంగా ఉన్న ఏ అక్షరమూ తన కవిత్వం లో లేదని జయంత్ చేప్తాడు




In the creative moments I hear the soft sounds and growls that come in and go out, come in and go out and select them. I cannot write anything that has emerged only from the world of dreams and is far off from the truth of life. All the epics that deny existence of human beings should be thrown away in ocean. The true poetry is that which inspires and heartens human being in their struggle of life.

ఈ కవిత చదవండి
**కవితను ఎక్కడ దాచాను ?**

కవిత కోసం నేను వెతుకుతున్నాను
టేబుల్ మీద
టేబుల్ సొరుగుల్లోనూ
కప్ బోర్డులలోనూ

పుస్తకాల అల్మారా లోనూ
పాత , సరికొత్త పుస్తకాల పేజీలలోనూ
నా ముతక చొక్కా జేబులలోనూ
నా ఒంటె తోలు బ్రీఫ్ కేసులోనూ
కవిత ను ఎక్కడ పెట్టి వుంటాను ?

నెరుడా ని
అమిచాయ్ ని
రిల్కే ని



పదే పదే అడిగాను

కవితను ఎక్కడ దాచి వుంటాను ?
కవితను వెతుకుతూ ,వెతుకుతూ
పెన్నూ , పేపర్ దగ్గరకి వచ్చాను
కానీ పుస్తక హృదయం లో కూడా

కవిత కనిపించలేదు

నిజం . కవిత ఎక్కడ ఉంటుంది . పేపర్ మీద పెన్నుతో రాసిన ప్రతి అక్షరమూ కవిత అవుతుందా ? నెరుడా , అమీ చాయ్ లాంటి గొప్ప కవుల వాక్యాలను వల్లెవేస్తే కవిత అవుతుందా ? అది జీవితం లో నుండి , జీవన అనుభవం లో నుండి తన్నుకుని రావాలి . ఒకసారి బయటకు వచ్చిన తరువాత పాఠకుడిని నిలువనీయకుండా చేయాలి . అది గొప్ప కవిత చేసే పని . అలా కవిత్వం రాయకపోతే నోట్ పుస్తకాల మధ్య నుండి కవిత రివ్వుమని ఎగిరి పోతుంది నల్లగా ఉన్న రాముడినీ , కృష్ణుడినీ ప్రజలు పూజిస్తారు . కానీ నల్లగా ఉన్న మనుషులను చూసి దూరంగా తొలగి పోతారు . దేవుడు అనే అమూర్త భావం పట్ల ఉన్న సహిష్ణుత మనిషి మూర్త సజీవ రూపం పట్ల మనిషికి ఎందుకు లేదు . దేహమే దేవాలయం అని కదా హిందూ మతం అనేది . దేహం దేవాలయము అయితే దేహం లో ఉండేది దేవుడే కదా . నల్లటి దేహం లో ఉన్న దేవుడిని ఎందుకు విస్మరిస్తున్నారు ? ఎందుకు వివక్షకు గురి చేస్తున్నారు .

ఈ కవిత చూడండి
**దేవాలయం**

పవిత్ర నదులన్నీ
నా నరాలలో ప్రవహిస్తున్నాయి
సూర్య, చంద్రులు, నక్షత్రాలు
నా కళ్ళలో వెలుగులు విరజిమ్ముతున్నాయి
అన్ని పవిత్ర పుణ్య క్షేత్రాలు
నాలోనే వున్నాయి

నేనింతవరకూ

ఒక అందమైన , అద్భుతమైన
అనితర సాధ్యంగా కాంతులీనే
ఒక దేవాలయాన్ని ఎక్కడా చూడలేదు
ఒక్క నా శరీరాన్ని తప్ప

ఈ కవితకి వేరే వ్యాఖ్యానము అవసరమా ?

జయంత్ కవిత్వ సంపుటి పెన్సిల్ ఔర్ దూస్రీ నజమే కి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది . ఆ కవిత్వ సంపుటిలోని పెన్సిల్ అనే కవిత చూడండి

**పెన్సిల్**

బెంచీ మీద కూర్చున్న బ్లూ జీన్స్ అమ్మాయి
పెన్సిల్ చెక్కుతూ వుంది

చెక్కడం పూర్తి అయ్యాక
పెన్సిల్ లో నుండి ఒక నల్ల పువ్వు
వికసించింది

స్వచ్ఛమైన కాయితం మీద పెన్సిల్
నల్ల శీతాకోక చిలుకల్లాంటి
అక్షరాలను రాసింది

ఆకాశం తెర మీద

సూర్య చంద్రులు నక్షత్రాల లాంటి
తెల్లని అక్షరాలు రాసింది
విశ్వ బాహువులకు
అందమైన అమ్మాయి కల్లాంటి
బంగారు రంగు రెక్కలు తొడిగింది

తెలుగులో ముక్తపదగ్రస్త అని ఒక అలంకారం ఉంటుంది . ఆ అలంకారం పద్ధతిలో ఇక్కడ జయంత్ ముక్త పద చిత్రాలను వేసి పాఠకుడి ని ఊపిరి తిప్పుకోనీకుండా చేసాడు . నల్ల పువ్వు , నల్ల శీతాకోక చిలుక అనడం తో పదచిత్రం రిపీట్ కావడం తో అది ముక్త పదచిత్రం అయింది

జయంత్ దే మరొక కవిత
**పేపర్**

పూర్వకాలం లో
మామూలు ఆకుల మీద
చెట్టు బెరళ్ళ మీద
తాళ పత్రాల మీద
రాళ్ల మీద
పశువుల చర్మాల మీద
అక్షరాలు రాసేవారు
కానీ దౌర్జన్యాల నల్ల ఖాతాలను మాత్రం
నా వొంటి మీదే రాస్తున్నారు

యిప్పటికీ కూడా దళితుల మీద జరిగే దమనకాండను ఇంతకంటే స్పష్టంగా , ఇంతకంటే ఘాటుగా చెప్పడం ఎవరికీ మాత్రం సాధ్యం అవుతుంది. ఈ కవిత మొత్తానికి శిఖరాయమానమైన పదం ఇప్పటికి కూడా . ఇకముందు కూడా అనే అవసరం లేని సమాజం ఎప్పటికైనా వస్తుందా ?

జయంత్ ఈ కవిత చూడండి
**నా కవిత్వం**

నాలుగు రహదారుల కూడలి
ఒంటరి వీధి
వీధిలోని అనామకమైన సందు
ఎక్కడైనా కానివ్వండి
నా అక్షరాలను నా కంటే ముందే
పసిగట్టి పోలీసులు వచ్చేస్తారు

టెర్రరిస్టులు ఎవరినో రౌండప్ చేసినట్టు
వీధి వీధి అంతా ఖాకీ తో నిండి పోతుంది
నా కవిత్వాన్ని పోలీసులు
రికార్డ్ చేస్తారు
నా కవిత్వం పొడిచే కత్తి లాంటిది
పోలీసులకు వొంటి నిండా భయం

జర జరా పాకుతుంది
ఏదో ఒక రోజు
నా కవిత్వం రాత్రి వక్షస్థలం మీద
బలంగా గుచ్చుకుంటుంది

ఆ రోజు
నా కవిత్వ సంపుటిలోని ప్రతి పేజీని
గాలి చేతిలో పెడతాను

కవిత్వం చీకటికి వక్షస్థలం మీద గుచ్చుకోవడం అనే ప్రతీక ఎంత బావుంది ? చీకటి దళితుల మీద జరిగే అత్యాచారాలకు ప్రతీక అనుకుంటే

కవిత్వం ఆ వక్షస్థలం లో గుచ్చుకోవడం , కవి తన సంపుటిలోని ప్రతి పేజీని గాలి చేతులలో పెట్టి ఆ విప్లవాన్ని విశ్వవ్యాప్తం చేస్తాననడం కవిత్వం పట్ల జయంత్ కి ఉన్న నమ్మకానికి సూచన

జయంత్ పర్మార్ కవిత్వం చదవండి . ఒక సన్నని దుఃఖం ఏదో సన్నగా గుండెలని మెలి తిప్పుతుంది. జయంత్ పర్మార్ మంచి చిత్రకారుడు కూడా . ప్రఖ్యాత చిత్రకారుడు డావిన్సీ ఒక మాట చెప్పాడు
Painting is poetry
That is seen rather than felt

And Poetry is painting
That is felt rather than seen

అని . టాగోర్ లాగ పెయింటింగ్ , కవిత్వమూ రెండు చేతులతో రాస్తున్న గీస్తున్న జయంత్ తన పెయింటింగ్ , కవిత్వం కలగలిపి పుస్తక రూపం లో తెస్తే బావుంటుంది . అది అతడి కోరిక కూడా
Keeping eyes on poems and paintings , I wonder how nice if I can be publish such a collection
అని తానే స్వగతం లో అనుకున్నాడు కనుక ఆ కల నెరవేరాలని ఆశిద్దాం . జయంత్ పర్మార్ కవిత్వం గురించి ఒక వ్యాసం లో చెప్పడం కష్టం . చిత్రకళ అతడి కవిత్వాన్ని ఎలా మెరుగుపరచిందో మరొక సారి

# వినోద్ కుమార్ శుక్లా కవిత్వం, వ్యక్తిత్వ చిత్రణ

"కవిత్వం రాయాలంటే ప్రాపంచిక విషయాలు నన్నాక్రమిస్తాయి" అని అంటారు వినోద్ కుమార్ శుక్లా. సమకాలీన భారతీయ హిందీ సాహిత్యంలో సుప్రసిద్ధులైన వారిలో ఒకరైన వినోద్ కుమార్ శుక్లా జనవరి 1, 1937 రాజ్ నంద్ గావ్, ఛత్తీస్ ఘడ్ లో జన్మించారు. తండ్రి రామేశ్వర్ శుక్లా , తల్లి లక్ష్మీ దేవి. సాధారణ మధ్య తరగతి కుటుంబం . భార్య సుధా శుక్లా హిందీ లెక్చరర్ . రాయపూర్ లో నివాసముండే శుక్లా జబల్ పూర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి ఎం.ఎస్ సి చేశారు. ఛాయావాద్ హిందీ సాహిత్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన ప్రముఖ కవి గజానన్ మాధవ్ ముక్తిబోధ్ రచనలు, వారి స్నేహం శుక్లా గారి మీద ప్రభావం చూపింది . కవిగా, నవలా రచయితగా సాహిత్యంలో తన పేరును శాశ్వతపరుచుకున్న శుక్లా నిరాడంబరత, ఆత్మీయతకు మారు పేరు. అతనెంత నిరాడంబరుడో అతని కవిత్వం కూడా అంతే నిరాడంబరంగా వుంటుంది. శుక్లా మొదటి కవితా సంపుటి "లగ్ బగ్ జై హింద్" 1971లో వచ్చింది. కవిగానే గాక ప్రముఖ నవలా రచయితగా కూడా పేరు పొందిన శుక్లా గారికి "దీవార్ మే ఏక్ ఖిడికే రహతీ థీ" నవలకు 1999లో సాహిత్య అకాడమి అవార్డు వచ్చింది. 2024 సంవత్సరానికి సాహిత్య కృషికి జ్ఞాన పీఠ్ పురస్కారం పొందారు . 2023 లో PEN/Nabokov అంతర్జాతీయ సాహిత్య పురస్కారంతో బాటు గజానన మాధవ ముక్తిబోధ్ ఫెలోషిప్, దయావతి మోదీ కవిశేఖర పురస్కారం ఇంకా ఇతర సన్మానాలు పొందారు . 'నౌకర్ కి కమీజ్ ' అనే నవలను మణి కౌల్ సినిమాగా తీశారు. కవిత్వం, నవలలే గాక, 'పేడ్ పర్ కమ్రా', 'ఏక్ కహనీ', 'ఏక్ దూర్ గావ్ కి రాత్' వంటి కథాసంపుటాలు కూడా వెలువరించారు . హిందీ సాహిత్యంలో 'రియాలిజం' 1920 30 దశకంలో అలాగే 'మ్యాజికల్ రియాలిజం' ఛాయలు 195060 ల తరువాత కనిపించాయి.

వినోద్ కుమార్ శుక్లా కవిత్వంలో వాస్తవికత, మాంత్రిక వాస్తవికత తో బాటు అధివాస్తవికత ను కూడా చూడవచ్చు. 'మాంత్రిక వాస్తవిక' కవిగా ప్రసిద్ధుడైన వినోద్ కుమార్ శుక్ల కవిత్వంలోని భిన్న పార్శ్వలను చూద్దాం :

ఏక్ ఫకీర్ నే మేరే
జిస్మ్ కో ఛూకర్ బోలా
అజీబ్ లాశ్ హై
సాంస్ భీ లేతీ హై
('ఒక ఫకీరు నా దేహాన్ని తాకి అన్నాడు /చాలా విచిత్రమైన శవం, శ్వాస కూడా తీసుకుంటుంది ") ఈ చిన్న కవితలో సమాజం పట్ల వున్న అతని అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిస్సహాయ స్థితిలో, దీనావస్థలో వున్న ఒక వ్యక్తికి సహాయం అందించలేని సమాజం శ్వాస తీసుకుంటున్న శవం మాత్రమే అన్న ఆవేదన, ఆర్తి, అధిక్షేపణ కనబడుతుంది. ఇక్కడ కవి ఒక వ్యక్తిని మాత్రమే సంబోధించడం లేదు, సమాజాన్ని, సమాజంలో విస్తరిస్తున్న అనేక వక్రతలను దృష్టిలో పెట్టుకొని వ్యాఖ్యానిస్తున్నాడు. దేహాన్ని తాకడం ఒక 'వాస్తవికత' ఐతే ఆ దేహాన్ని శవంతో పోల్చి శవం శ్వాస తీసుకోవడం అనడం ఒక 'మాంత్రిక వాస్తవికత' . ఈ మాంత్రికత లో సమాజంపై విమర్శ వుంది. శుక్లా కవిత్వంలో వస్తువు సాధారణంగా ఉంటుంది, వస్తువును చూపే దృశ్యం మనకు సాధారణంగా ఎదురయ్యేవే. కానీ ఆ కవితలోని సంక్షిప్తత, గాఢత, భావ విస్తృతి విశేషమైంది. 'హతాషా సే ఏక్ వ్యక్తి బైట్ గయా థా' కవితలో

నిరాశతో అతను కూలబడ్డాడు
అతనెవరో నాకు తెలియదు
నిరాశ అంటే ఏమిటో నాకు తెలుసు
అందుకే, అతని దగ్గరికి వెళ్లాను, నా చేతిని అందించాను
నా చెయ్యి అందుకొని అతను లేచి నిలబడ్డాడు
నేనెవరో అతనికి తెలియదు
కానీ, అతనికి సహాయంగా అందించిన నా చేయి తెలుసు
ఇద్దరమూ కలిసి నడిచాము
ఇద్దరమూ అపరిచితులమే
కానీ, కలిసి నడవడం ఇద్దరికీ తెలుసు...

పై రెండు కవితలు చూస్తే కవి మానవీయ విలువలకు, మానవీయ సంబంధాలకు ఇచ్చే ప్రాధాన్యత, కవిలోని మానవతా వాదం మనకు స్పష్టమవుతుంది . ఈ రెండు దృశ్యాలలోని వాస్తవికత అతి సాధారణమైనది, కానీ క్రియాశీలకంగా లేదా ఒక మానవీయ చర్యగా నడతలో చూడడం, చూపడం అతి కష్టమైనది. గుణాత్మకమైన రూపుదాల్చి వచ్చే కార్యశీలత ఇక్కడ ఒక మాంత్రికతగా చెప్పుకోవచ్చు. ఒక అసాధారణమైన చర్యను సాధారణంగా చూపడమే దీని విశిష్టత, ప్రత్యేక లక్షణం. ఒక చేయి అందించే స్పర్శ లోని స్నేహం, ప్రేమలోని వెచ్చదనం అతనికి, అపరిచితుడికి మధ్య ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించి జీవితం పై అనురక్తి, ధైర్యం కలిగిస్తుంది. ఇద్దరు అపరిచితుల మధ్య వారధి కడుతుంది .

'జో మేరె ఘర్ కభీ నహీ ఆయేంగే ...!' కవితను విశ్లేషించుకుంటే
"ఎవరైతే ఎప్పుడూ నా ఇంటికి రా(లే)రో
వారిని కలవడానికి నేనే వారి దగ్గరికి వెళ్తాను
ఉప్పొంగి ప్రవహించే నది నా ఇంటికి రాలేదు
కనుక, నదీ లాంటి మనుషులను కలవడానికి
నదీ తీరానికి వెళ్తాను, కాసేపు ఈదులాడతాను, కాసేపు మునిగి తేలుతాను...
'నదీలాంటి మనుషులను కలవడానికి నదీ తీరానికి వెళతాను' అంటాడు. కవితాత్మకంగా రాసిన ఈ వాక్యాలకు అర్థం ... 'పనులతో తీరికలేని మనుషుల దగ్గరికీ నేనే వెళతాను, వారి సంభాషణలో కాసేపు ఈదులాడుతాను, వారి మాటల స్నేహ మాధుర్యంలో కాసేపు మునిగిపోతాను' అన్నది వీటి భావార్థం. మొదటి రెండు పంక్తులలో ఒక అస్పష్టత వుంది. దీని తర్వాత కవిత కొనసాగింపులో ఒక విరుపు వస్తుంది. 'ఉప్పొంగి ప్రవహించే నదీ నా ఇంటికి రాదు అని నదీ తీరానికి వెళతాను' అని సాగుతుంది. తరువాత నదీ లాంటి మనుషులను కలవడానికి అని సాగడం ఒక అస్పష్టతతో ఒక వాస్తవిక దృశ్యాన్ని మానవ అనుభవాలుగా సృష్టించి, శకలాలుగా చిత్రించి వాస్తవికత నుండి మ్యాజికల్ రియాలిజంను దాటుకుంటూ సర్రియాలిజం లోకి ప్రవేశించడం కవి చాతుర్యానికి నిదర్శనం. కవి వాస్తవంగా నదీ తీరానికి వెళ్లాడా? నది ప్రవాహ గుణం కలిగినది, అవరోధాలను దాటుకుంటూ, దారి చేసుంటూ, ముందుకు సాగుతూ ఒక అడవిని సృష్టిస్తుంది, సామాజిక జీవనానికి చైతన్యం అందిస్తుంది, నాగరికతకు ప్రాణం పోస్తుంది. అలా నిరంతరం తీరిక లేకుండా కష్టించి పనిచేసే శ్రమజీవుల సమూహాలను నదితో పోల్చి చెపుతాడు. శుక్ల కవితల్లో ప్రతీకలు ప్రధాన పాత్ర పోషిస్తాయి అని చెప్పవచ్చు .

లెక్కలేని వృక్షాలు, పంట పొలాలు నా ఇంటికి రాలేవు
పంట కళ్లాలు లాంటి మనుషులను కలవడానికి నేనే వెళ్తాను
పల్లె పల్లెకు, వాడ వాడకు, చెట్టు చేమ వద్దకు వెళ్తాను
పనుల్లో మునిగి వున్నవారి వద్దకు నేను ఉబుసుపోకకు వెళ్ళను
ఒక అవసరమైన పనిగా వెళ్లి కలుస్తూ వుంటాను
ఇదే నా ఒకే ఒక్క చివరి కోరికగా
ఇదే నా మొదటి ప్రాధాన్యతగా ఉండాలనే కోరికతో వుంటాను" పై కవిత కళాసంస్కృతుల సమ్మేళనంతో చేతనాచేతనాల మధ్య వున్నఖాళీని పూరిస్తున్నది. వాస్తవికతను, భావాన్ని కలుపుతూ స్వాప్నికమైన జగత్తులోకి తీసుకెళ్తుంది. వాస్తవికమైన, సరళమైన జీవితాన్నిసూటిగా, ప్రత్యక్షంగా చూపిస్తూనే మరో జగత్తులోకి తీసుకెళ్లి అధివాస్తవికత లోకి మళ్ళిస్తుంది. గుణాత్మకంగా, ఆశావహ దృక్పథంతో కవితను ముగిస్తాడు కవి. వాస్తవికతలో వస్తువు ప్రతి దృశ్యంలో కనబడుతుంది అదే ఇమేజరీలో వస్తువు అదృశ్యమై యవనిక మాత్రమే ఉంటుంది. Imagery (బింబాత్మకతను) ని దర్శింపజేసే శైలి వి.కె.శుక్లా కవిత్వంలో చూడవచ్చు. ఉదాహరణకు : ఆకాశ్ సే ఉడ్ తా హువా ...!

"ఆకాశ్ సే ఉడ్ తా హువా/ ఏక్ చోటా సా హరా తోతా /
ఏక్ పేడ్ మే జాకర్ బైఠ్ గయా/ పేడ్ భీ ఖూబ్ హరా భరా థా /
ఫిర్ తోతా ముఝే దిఖాహి నహి దియా /
వహ్ హరా భరా పేడ్ హీ దిక్ తా రహా "
ఈ కవిత చదవడానికి చాలా సరళంగా కనబడుతుంది. ఇందులో ఒక దృశ్యం మాత్రమే వుంది. చెట్టుపై వాలిన పచ్చని చిలుక చెట్టు పచ్చదనంతో కలిసిపోయి అదృశ్యమైన భావనను కలిగిస్తుంది. దీని సౌందర్యం ఇక్కడే వుంది. కవితలోని వస్తువైన పచ్చని చిలుక అదృశ్యమై కేవలం యవనిక లోని చెట్టు పచ్చదనం మాత్రమే దర్శనమిస్తుంది. ఇది Imagery (బింబాత్మక శైలి) లోని విశిష్టత. వాస్తవికతలో వస్తువు అలాగే ఉంటుంది, background మారుతూ వుంటుంది . శుక్ల కవిత్వంలో ఒక వింతైన, సార్వజనీనమైన, విశాల దృక్పథంతో కూడిన అస్పష్టత వుంటుంది. అతని కవిత్వం ద్వారా సృష్టించబడిన దృశ్యీకరణలో దూరం నుండి మనల్ని మనం చూసుకోగలమా? అన్న భావన కలుగుతుంది. ఆ అనుభవంలో ఈ బాహ్య ప్రపంచంలో మనం మార్గనిర్దేశనం చేసుకోగలుగుతున్నామా? బాహ్య ప్రపంచంలోని వైరుధ్యాలను మనలో ఇంకింపజేసుకోగలుగుతున్నామా? ఫలితంగా మన లోపలి ప్రపంచం ఏ విధంగా స్పందిస్తున్నది. ఈ రెండు బాహ్య, అంతర్ ప్రపంచాలు అరుదుగా కలుసుకున్న భావన కలుగుతుంది. చేతనాచేతనాల మధ్య వున్న అస్పష్టమైన రేఖ మాయమవుతున్న అనుభూతి కూడా కలుగుతుంది. శుక్లా కవిత్వంలోని సారళ్యత, క్లుప్తత, వక్రోక్తి, యదార్థ భావన అన్నింటి సమ్మేళనంతో బాహ్య, అంతర్లోకాల మధ్య వున్న రేఖ మాయమవుతుంది. ఈ లక్షణమే పాఠకుడిని కట్టిపడేస్తుంది. చిన్న సంఘటనలను తీసుకొని లోతైన భావనలతో కూడిన ప్రశ్నలను సంధిస్తాడు. అతని కవితల్లో భౌతికమైన వస్తువులు అధిభౌతికరూపాన్ని దాల్చడం, వాస్తవికత అధివాస్తవికత రూపంలోకి పరిణామం చెందడం వంటి విలక్షణమైన స్వభావాన్ని కలిగివుంటాయి. రోజు పగలు ఏడెనిమిది గంటలు, రాత్రి రెండు మూడు గంటలు రాయడం, చదవడం చేసే శుక్లా 'చెప్పడానికీ చాలా వుంది , కానీ, అంతా చెల్లాచెదురుగా విస్తరించివున్నాయి. అవన్నీ ఒక చోట రాశి పోయడం నాకు సాధ్యం కావటం లేదు' – అంటాడు. నా ఆలోచనలు, సంవేదనలను నా రచనలే వ్యక్తపరుస్తాయి. సోషల్ మీడియా నాకు నచ్చని సాధనం అని చెప్పే నిరాడంబర కవి , జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత వినోద్ కుమార్ శుక్లా డిసెంబర్ 23, 2025న రాయపూర్ లోని తమ స్వగృహంలో కన్నుమూయడం సాహితీలోకానికి తీరని లోటు. వారి స్మృతిలో ఈ అక్షర నివాళి...



- డా. రూప్ కుమార్ డబ్బీకార్, 9177857389

ANN తెలుగు

# మహా పత్రిక

05

సోమవారం, హైదరాబాద్ | 29-12-2025 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM



### ప్రయాణికుని వద్ద నుంచి 50 వేల
## నగదు సెల్ ఫోన్ తో
# ఆటో ముఠా పరార్

**రాజేంద్రనగర్ మహా ;** ఓ వ్యక్తిని ఆటోలో ఎక్కించుకొని 50 వేల నగదు సెల్‌ఫోన్ తో పరారైన సంఘటన ఆర్జీఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, ఫంక్షన్ నిమిత్తం జడ్చర్ల నుంచి శంషాబాద్ బస్టాండ్‌కు రిటైర్ ఉద్యోగి సత్యనారాయణ బస్సులో వచ్చాడు. బంధువుల ఇంటికి వెళ్లడానికి వేచి చూస్తున్నాడు, అంతలోనే ఒక ఆటో వచ్చి రిటైర్ ఉద్యోగి అయిన సత్యనారాయణను ఆటోలో ఎక్కించుకుంది. ఆటోలో ముందు ఇద్దరు, వెనక ఇద్దరు ఉన్నారు. బాధితుడు ఎక్కి వెనక కూర్చున్నాడు. అంతలోనే ముందు కూర్చున్న ఇద్దరు వ్యక్తులు వచ్చి వెనక కూర్చున్నారు, అతని మాటల్లో పెట్టి చేతులు గట్టిగా పట్టుకొని 50 వేల నగదు సెల్ ఫోన్ తో పరారయ్యారు. బాధితుడు లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్ ను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యేగా గెలవడం ఈజీ
# సర్పంచ్ గా గెలవడమే కష్టం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**షాద్ నగర్. మహా:** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా గెలవడం ఈజీ.. కానీ సర్పంచ్ గా గెలవడం చాలా కష్టం.. ఆర్థిక భారాన్ని భరించాలి.. పోటీ తత్వం అలవర్చుకోవాలి.. సమస్యలపై దృష్టి సారించాలి.. ఇవన్నీ దాటి ముందుకు వచ్చిన సర్పంచ్ లకు గ్రామాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం సహకరించాలి.. ఎన్నో కష్టాలు పడితే తప్ప సర్పంచ్ పదవి సజావుగా కొనసాగే పరిస్థితి లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శంషాబాద్ లోని కెఎల్ సిసి ఫంక్షన్ హాల్లో ఐటి, పరిశ్రమల శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులు హాజరైన కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా సర్పంచులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికరంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రభుత్వమని, నాడు, నేడు ఎన్నికల నిబంధనలను ఏమాత్రం అతిక్రమించకుండా నిజాయితీగా సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిందని గుర్తు చేశారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, జిల్లాకు ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిధుల దిశగా సహకారం అందించాలని కోరారు. జిల్లా పరిధిలో 1200 మంది సర్పంచులు ఉన్నారని వారందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేయక గ్రామాలను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. నూతన మండలాలను, నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడ కూడా ప్రభుత్వ భవనాలు నిర్మాణం లేక అద్దె భవనాలలో, పాఠశాల గదుల్లో పంచాయతీలు కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. పాలకవర్గం పనిచేసే పరిస్థితి కూడా గ్రామాలలో లేదని వాపోయారు. కొత్త పంచాయతీలకు సొంత భవనాలు ఇవ్వాలని కోరారు. ఇన్చార్జ్ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు గ్రామపంచాయతీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఒక్కో సర్పంచ్ కు పది నుంచి 20 లక్షలు నిధులు ఇవ్వగలిగితే అదే పెద్ద సత్కారం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.





నిధుల కోసం మంత్రినీ బ్రతిమిలాడిన ఎమ్మెల్యే

సర్పంచుల సన్మాన కార్యక్రమంలో వేదికపై ఆసక్తికర సన్నివేశాలు దర్శనమిచ్చాయి. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమ నియోజకవర్గానికి సర్పంచులకు నిధులు కేటాయించాలని ప్రత్యేకంగా బ్రతిమలాడుతుంటే ఆ సన్నివేశం చూసిన వారితోపాటు స్వయంగా మంత్రి కూడా దరహాసంతో సభలో కనిపించారు. తన నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని గెలిచిన సర్పంచులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కొంత ప్రత్యేక దృష్టితో చూడాలని అన్నా నువ్వు తలుచుకుంటే అయిపోతుంది మా జిల్లాకు మంత్రి లేరు మీరే ఇన్చార్జి మంత్రి కాబట్టి మా సర్పంచులకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వండి అంటూ మంత్రి గడ్డం పట్టుకుని బతిమిలాడుతూ ఉంటే అందరూ సరదాగా నవ్వుకున్నారు.

### 24 సంవత్సరాల తర్వాత పదవ తరగతి
# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
### మధుర జ్ఞాపకాలతో ఒకరినొకరు పలకరింపులు




**రాజేంద్రనగర్ మహా ;** మైలాల్ దేవ్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 24 ఏళ్ల తర్వాత స్నేహితులందరూ ఒకే వేదికపైకి చేరుకోవడంతో ఆ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాటి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విచ్చేశారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో తమ గురువులకు పాదాభివందనం చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో స్థిరపడటానికి మార్గదర్శనం చేసిన గురువుల పట్ల విద్యార్థులు కృతజ్ఞతలు చాటుకున్నారు. చిన్ననాటి స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.

**ఆ రోజులను గుర్తు చేసుకున్నారు**

చేసిన అల్లరి పనులు, తరగతి గదిలో అల్లరి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మధురమైన జ్ఞాపకాల్లోకి వెళ్లారు. ఎవరెవరు ఏయే వృత్తుల్లో, ఏయే హోదాల్లో ఉన్నారో ఒకరి నోకరు పరిచయం చేసుకున్నారు. ఈ కలయిక తమకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 20002001 బ్యాచ్‌కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత కృత్రిమ కాళ్ల
# పంపిణీ శిబిరం

**వరంగల్ మహా;** వరంగల్ లో పరికి పండ్ల నరహరి, ఐఏఎస్ స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం విజయవంతంగా ముగిసింది. వరంగల్ నగరంలోని కొత్తవాడలో ఉన్న పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణంలో, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భగవాన్ మహావీర్ ట్రస్ట్ - హైదరాబాద్ వారి సహకారంతో డిసెంబర్ 27, 28 తేదీల్లో నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల శిబిరం ద్వారా మొత్తం 200 మందికి పైగా దివ్యాంగుల కు ఉచితంగా కృత్రిమ కాళ్లు, పాత వారికి రిపేర్ చేసి, వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని అంతేకాకుండా కొత్తవారికి కొలతలు తీసుకోవడం, నిపుణులచే కృత్రిమ కాళ్ళు అమర్చడం వరకు అన్ని ప్రక్రియలను సక్రమంగా నిర్వహించి, లబ్ధిదారులకు వెంటనే సహాయక పరికరాలు అందించడం జరిగింది. ఈ శిబిరానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో దివ్యాంగులు హాజరయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్, కొలతలు, పంపిణీ వంటి అన్ని ఏర్పాట్లను క్రమబద్ధంగా నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నేత చిప్ప వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా పరిపాలన అధికారులు, మున్సిపల్ యంత్రాంగం, వైద్య నిపుణులు, వాలంటీర్లు, అలాగే భగవాన్ మహావీర్ ట్రస్ట్ -హైదరాబాద్ వారికి, ఆలయ ఫౌండేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ రమేష్ బాబు, అడ్డిషనల్ సీఈఓ రాజేంద్ర కుమార్, డెప్యూటీ సీఈఓ నాగార్జున, పరికిపండ్ల సుమంత్, వినయ్, గుణసాగర్, నిఖిల్, నిఖిల్, రాజేష్. ఉమేష్, మహేష్, రాఖి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల బాధ్యత సర్పంచులదే

- రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు
- ఉమ్మడి జిల్లాలో ఎన్నికైన సర్పంచులకు సన్మానం
- ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచులు కృషి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఉమ్మడి జిల్లాలో ఎన్నికైన సర్పంచులకు, డిసిసి అధ్యక్షులు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, దారాసింగ్ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ప్రకాష్ గౌడ్, మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మల్ రెడ్డి రాంరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సత్యనారాయణ రెడ్డి హాజరై, జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సత్కరించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేయాలి...**

ఈ సందర్భంగా ఐటి మంత్రి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలు అప్పగించిన బాధ్యతను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ స్వయంప్రతిపత్తికి పెద్దపీట వేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తోందని, గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ప్రజలతో మమేకమై గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటున్నానని వారు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం స్థానిక ప్రజా ప్రతినిధులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, గ్రామాభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు..

**ప్రభుత్వ సంక్షేమ పథకాల బాధ్యత సర్పంచులదే...**

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన జిల్లాలోని వివిధ గ్రామాలకు సర్పంచ్‌లకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాలకు కావలసిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత సర్పంచులది అని, గ్రామాలకు కావలసిన సదుపాయాలు మౌలిక వసతులు కల్పిస్తూ, గ్రామ అభివృద్ధికి దోహదపడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యేలు సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, రాజు, ఐఎన్టిసియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు, A' B' బ్లాక్ ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
### రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్
### మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫామ్హౌస్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీసీపీ



**మొయినాబాద్ మహా:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్‌గౌతమ్ హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్‌గౌతమ్ పర్యవేక్షణలో చేవెళ్ల ఏసీపీ బి.కిషన్ మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి రాజేంద్రనగర్ జోన్ లోని ముగ్గురు సీఐలు, 7మంది ఎస్సైలు 70మంది సివిల్, ఏఆర్ సిబ్బందితో కలిసి మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమారు (50) ఫామ్హౌస్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించి పార్టీలు నిర్వహిస్తున్న కుత్బుద్దిన్ గూడలోని గోల్డెన్ మేడోస్, గుణ, అజీజ్ నగర్ లోని జా ఫామ్హౌస్ లను పోలీసులు గుర్తించి. పార్టీ నిర్వాహకులు యజమానులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. ఫామ్హౌస్ నిర్వాహకులు, యజమానులు అనుమతులు తీసుకొని పార్టీలు నిర్వహించుకోవాలని అన్నారు. ఎలాంటి అనుమతులు పొందకుండా పార్టీలలో లిక్కర్, మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్, హుక్కా, గంబ్లింగ్, బెట్టింగ్ మరియు వ్యభిచారం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఫామ్హౌస్ లను సీజ్ చేసి నిర్వాహకులు, యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని డీసీపీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు.

## మా ప్లాట్లు మాకే కావాలి
# వేచి చూస్తున గ్రామస్థులు
### మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన గ్రామ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్



**మొయినాబాద్ మహా:** ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పునరుద్ధరించి పేదలు ఇండ్లు కట్టుకునే విధంగా కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన గ్రామ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్, మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లోని 151 సర్వే నంబర్ లోని గ్రామ పేద ప్రజలకు 2007వ సంవత్సరంలో 290 పేద కుటుంబాలకు 60గజాల ఇళ్ల స్థలాల పట్టాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు వారికి కేటాయించిన స్థలాలలో ఇండ్లు కట్టుకునే సమయంలో అధికారులు అడ్డుకుంటున్నారని, గ్రామంలోని ఇండ్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారని, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టి పేదలు ఇండ్లు కట్టుకునే విధంగా కృషి చేయాలని, మంత్రి శ్రీధర్ బాబును కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టి పేదలు ఇల్లు కట్టుకునే విధంగా కృషి చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంలో చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్
### పోలీసుల అదుపులో ఏడుగురు నిందితులు.. వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిసిపి






**వరంగల్ హన్మకొండ మహా;** ఏటీఎం కేంద్రాలకు కన్నం వేసి చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర ముఠా కు చెందిన ఏడుగురు నేరస్థులను సిసిఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకొని , వీరి నుండి పోలీసులు 5 లక్షల 10 వేల రూపాయల నగదు, రెండు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, నేరానికి వినియోగించే ఐరన్ ప్లేట్ల తోపాటు డూప్లికేట్ తాళం చెవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు**

ఆరిఫ్ ఖాన్, వయస్సు23, ఖారెడా గ్రామము, సర్ఫరాజ్ , వయస్సు 24, బీజ్వాడ నారోక గ్రామము, యం.ఆష్ మహ్మద్, వయస్సు 29, షాపుస్ ఖాన్, వయస్సు 33, మోరేడా గ్రామము, షారూఖాన్, వయస్సు 33, మోరేడా గ్రామము, అస్లాం ఖాన్,వయస్సు 33,మోరేడా గ్రామము, యం.షారుఖాన్, వయస్సు 27, మహా వకార్డ్, గ్రామము, సమీర్ ఖాన్, ఖారెడా గ్రామము, పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు మాల్కిడా తాలుకా, అల్వార్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించడం జరిగింది. ఈ అరెస్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత వెల్లడిస్తూ పైన తెలిపిన వివరాల ప్రకారం రేకు ప్లేటు ను అమర్చడం ద్వారా బ్యాంక్ ఖాతా దారులు డబ్బు ఏటీయంలో డ్రా చేసుకునే సమయంలో డబ్బు డ్రా అయ్యే మార్గంలో ముఠా ఏర్పాటు చేసిన ఇనుప ప్లేటు కారణంగా ఏటీయం మిషన్ రావల్సిన డబ్బు బయటకు రాకుండా మిషన్ లోపలే నిలిపోవడం జరుగుతుంది. ఏటీయం మిషన్ నుండి డబ్బు బయటికి రాకపోవడంతో బ్యాంక్ ఖాతాదారుడు మిషన్ సమస్యగా భావించి అక్కడి నుండి వెళ్ళిన అనంతరం అదే ఏటీఎం పరిసర ప్రాంతాల్లో గమనిస్తూ వుంటూ వున్న ముఠా సభ్యులు ఖాతాదారుడు ఏటీఎం కేంద్రం నుండి వెళ్ళిపోగానే ఈ ముఠా ఏటీఎం లోకి వెళ్ళి తమ వద్ద వున్న తాళంతో ఏటీఎం తెరచి అందులో నిలిచిపోయిన డబ్బును ముఠా చోరికి పాల్పడగా ఖాతాదారుడికి ఏటిఎం సెంటర్ నుండి నగదు డ్రా చేసినట్లుగా ఫోన్ కు మేసెజ్ కూడా రావడంతో ఖాతాదారులు బ్యాంకు కు పిర్యాదు లు చేయడం జరిగింది. ఈ విధంగా నిందితులు రాజస్థాన్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడటం జరిగింది. ఈ తరహ చోరీలపై బ్యాంక్ అధికారులకు పలు ఫిర్యాదులు రావడంతో బ్యాంక్ అధికారులు ఫెర్టో కంపెనీ కి చెందిన పాత ఏటీయం మిషన్ స్థానంలో నూతన ఏటీఎం లను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ముఠా చోరీలు చేసేందుకు అవకాశాలు సన్నగిల్లడంతో ఈ ముఠా సభ్యులు ఈ తరహా ఏటీఎం మిషన్ లు వున్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, అంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పంచిమ బెంగాల్ , కేరళ రాష్ట్రాల్లో మొత్తం 40 కి పైగా చోరీలకు పాల్పడ్డాడరు. ఇదే తరహా చోరీలు చేసేందుకు వరంగల్ ట్రై సిటికి రెండు కార్లలో చేరుకున్న ఈ ముఠా ముందుగా నగరంలో పోర్ట్ ఏటీయం మిషన్లు వున్న ఏటీయం కేంద్రాలు గుర్తించి గత నవంబర్ తో నుండి ఇప్పటి వరకు 7 ఏటీయం కేంద్రాల్లో ఈ ముఠా సభ్యులు చోరీలకు పాల్పడి మొత్తం 12లక్షల 10 వేల రూపాయల చోరీకి చేసారు. ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చోరీలకు పాల్పడగా, కాజీపేట, హన్మకొండ, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చోరీకి పాల్పడ్డారు. నగదు పోయిన విషయం ఖాతా దారులు సంబంధిత బ్యాంకు లలో పిర్యాదు చేయగా , బ్యాంకు వారు థర్డ్ పార్టీ అయిన ఏటిఎం సెక్యూరిటీ, మెయింటెనెన్స్ చేసే సంస్థ అయిన ఎఫ్ ఎస్ ఎస్ ఎల్ టి డి ( ఫైనాన్సియల్ సాఫ్ట్ వెర్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ) వాళ్లకు సమాచారం ఇవ్వగా వారు ఈ చోటీలపై పోలీసులకు ఫిర్యాదులు చేయగా అప్రమత్తమైన పోలీసులు, పర్యవేక్షణలో భాగంగా క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, క్రైం కాజీపేట్ ఏసిపిలు సదయ్య, ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకున్న పోలీసులు నిందితులను గుర్తించి వారిపై నిఘా పెట్టడం జరిగింది. నిందితులు ఉదయం కాజీపేట చౌరస్తా ప్రాంతంలోని పెర్టో కంపనీ కి చెందిన ఎటిఎం కేంద్రాల్లో తిరిగి చోరీ చేసేందుకు కార్లలో వచ్చి ఎవరు లేని సమయంలో ఏటీఎం డోర్ ఓ పెన్ చేసి దానికి స్టికర్ అతికించిన ఐరన్ ప్లేట్ ను బిగిస్తుండగా పోలీస్ వారు రాగ వారిని చూసి మేము పారిపోవుటకు ప్రయత్నం చేయగా పోలీసు వారు మమ్మల్ని వెంబడించి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు. వీరిని విచారిస్తున్న క్రమములో తెలింద ఏమిటంటే, వీళ్ళ లాగే కొంత మంది రాజస్థాన్ కు చెందిన యువత ముఠాలు గా ఏర్పడి దేశం లోని వివిధ రాష్ట్రాలలో ఇలాంటి నేరాలు చేస్తున్నారు అని తెలిసింది, ఇలాంటి నేరాలు జరుగుతున్నట్టు ఇప్పటి వరకు ఎక్కడ కూడా నేరాలు నమోదు కాలేదు, ఇలా నేరాలు జరుగుతున్నట్టు బ్యాంకు ఉన్నతాధికారులను వరంగల్ పోలీసులు అప్రమత్తం చేయడం జరిగింది. ఈ ముఠా సభ్యులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉన్నతాదికారులతో పాటు సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషా, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ శ్రీనివాస్ రాజు, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, శ్రీనివాస్ కానిస్టేబుళ్ళు విష్ణు, కుమారస్వామి, శ్రీధర్, హన్మంతు, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.



## ఉత్తమ ప్రతిభకు మూడు స్వర్ణ పతకాలు
### రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలో విజేత శ్రీహరి

**వరంగల్ మహా;** తెలంగాణ మాస్టర్స్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు కరీంనగర్ పట్టణంలో ఈనెల 27, 28 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలలో వరంగల్ దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ కు చెందిన బలభక్తుల శ్రీహరి 400 మీటర్ల హర్డిల్స్, 100 మీటర్ల హార్డిల్స్ తోపాటు 400 మీటర్ల పరుగు ఈవెంట్ లలో పాల్గొని విజేతగా నిలిచి మూడు స్వర్ణ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ శాశ్వత ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్ , ట్రెజరర్ లక్ష్మీ కరీంనగర్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ్, రావెల్ల రామారావు వీరందరూ కలిసి శ్రీహరిని ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ లో జరిగే "జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీ" లలో పతకాలు సాధించి, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. బలభక్తుల శ్రీహరి బాల సముద్రంలోనే ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. శ్రీహరి ఎల్ఐసి జోనల్ ఆలిండియా పోటీలలో అనేక పతకాలు సాధించారు. ఇంతకు ముందు మాస్టర్స్ అథ్లెటిక్స్ తెలంగాణ రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహించి, రాష్ట్ర స్థాయి పోటీలలో అనేక సార్లు స్వర్ణ పతకాలు సాధించి, అంతర్జాతీయ స్థాయి పోటీలలో సైతం పాల్గొన్నారు.

## ఓసి గర్జన సభను
# విజయవంతం చేయాలి
### ఓసి జెఎసి వాల్ పోస్టర్ ఆవిష్కరణ
### జెఏసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ



**వరంగల్ మహా;** వరంగల్ నగరంలో రైల్వే గేట్ కింద శాంతి నగర్ ఆర్యవైశ్య పరపతి సంఘం కార్యాలయంలో ఓసి జెఎసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. గార్లపాటి నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓసి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ ఓ సి జెఏసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశ్య, రెడ్డి, బ్రాహ్మణ ,కమ్మ, వెలమ, మార్వాడి, అగ్రవర్ణ, పేద కులాల ఆధ్వర్యంలో ఓసి జేఏసీ ఏర్పాటు చేసి తమ డిమాండ్ల పరిష్కారం హక్కుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఓసి లందరూ కలసి సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనవరి 11 న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్లో మధ్యాహ్నం 3 గంటలకు సభ నిర్వహించబడుతున్న ఈ సభకు అన్ని రాజకీయ పార్టీల ఓసి నాయకులు, కుల సంఘాల రాష్ట్రస్థాయి అధ్యక్షులు పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా ఈడబ్ల్యూఎస్ దేశవ్యాప్తంగా కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో అమలు చేయాలని జనరల్ కోటలో ఉండబడే బ్యాక్ ల పోస్టులను భర్తీ చేయాలని అలాగే అన్ని కులాల్లో క్రిమిలేర్ చట్టాన్ని అమలు చేయడం తోపాటు రాజ్యాంగం లో పొందవలసిన విధంగా అన్ని హక్కులు అందరికి కల్పించాలని ఉద్యోగాల్లో . వయోపరిమితి అందరికీ సమానంగా చూడాలని తదితర అంశాలతో కూడిన డిమాండ్లతో సభ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఇందులో ఓసి బిడ్డలంతా ఈ సభలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ శర్మ గుండ ప్రభాకర్, బోనగిరి రాజన్న, గందే శ్రీనివాస్ గుప్తా, ఓలం సదాశివుడు, పాల మురళీధర్, సోమా అశోక్, యాద రవికుమార్. శ్రీరామ్ శ్రీనివాస్ వీరేందర్ సుప్రియ వనజ . వీరభద్రయ్య ఇమ్మడి శ్యాం బాబు, సోమేశ్వర్ . చిరునవ్వుల కృష్ణమూర్తి సురేష్ అంజన్న పాల్గొన్నారు.

# భద్రత, ఉపాధి, ఆదర్శం @ చర్లపల్లి జైలు

## జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు.. ఖైదీల మార్పుకు వినూత్న కార్యక్రమాలు

"జైళ్లు పేరు వినగానే ముందు భయం పుడుతుంది.. తెలిసో, తెలియకో తప్పు చేసి జైలు వెళ్లగానే లోపల ఏం చేస్తారో, ఏలా చూసుకుంటారో చాలా మందికి తెలియదు. కాని సినిమాల్లో చూపించే జైళ్లు వేరు.. నిజ జీవితంలో ఉండే జైళ్లు వేరు. ఇప్పటి జైళ్లు ఖైదీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం పనిచేస్తూనే ఉన్నాయి. అందులో చర్లపల్లి కేంద్ర కారాగారం ఖైదీల మార్పు కోసం, వినూత్న సంస్కరణలు చేపడుతూ స్ఫూర్తిగా నిలుస్తోంది.

**మహా, ప్రత్యేకం:**

తెలంగాణ జైళ్ల శాఖ నూతన సంస్కరణల దిశగా, ఖైదీల మార్పు దిశగా పనిచేస్తోంది. మోడల్ ప్రిజన్‌గా గుర్తింపు పొందిన చెర్లపల్లి సెంట్రల్ ప్రిజన్ 2025లో జైలు పరిపాలన, ఖైదీల సంక్షేమం, మౌలిక సదుపాయాల ఆధునీకరణ మరియు సిబ్బంది శ్రేయస్సు రంగాల్లో అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసింది.



### ఖైదీల పునరావాస కార్యక్రమాలు

ఐదు సంవత్సరాల విరామం అనంతరం, 2025లో చర్లపల్లి సెంట్రల్ ప్రిజన్‌లో ఖైదీల కోసం వార్షిక క్రీడా సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జైళ్ల నుంచి వచ్చిన 220 మంది ఖైదీలు రెండు నెలల పాటు చెర్లపల్లిలో నివసిస్తూ తీవ్ర శిక్షణ పొందారు. ఈ కార్యక్రమం ద్వారా ఖైదీలలో క్రమశిక్షణ, జట్టుకృషి, సానుకూల ప్రవర్తనా మార్పును ప్రోత్సహించడంలో జైళ్ల శాఖ ముఖ్యమైన మైలురాయిని సాధించింది.

### ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ

ఖైదీల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, జైలు ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యంతో కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయికి తీసుకొచ్చారు. ఆధునిక ల్యాబ్, డయాగ్నస్టిక్ పరికరాలు, దంత వైద్య సదుపాయాలతో మెడికల్ డిస్పెన్సరీని అప్‌గ్రేడ్ చేశారు. ప్రతి ఖైదీకి వ్యక్తిగత వైద్య ఫైళ్లు, కేస్ షీట్‌లు సిద్ధం చేయడంతో పాటు, వైద్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేశారు. జైలు పరిశ్రమలను ఆధునిక యంత్రాలతో అప్‌గ్రేడ్ చేశారు. ఖైదీలు తయారు చేసిన వస్తువులను ఏకరీతి లోగోతో బ్రాండ్ చేసి, ప్రత్యేక గోదాం ఏర్పాటు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా సూపర్ మార్కెట్ తరహా రిటైల్ స్టోర్ ఏర్పాటు ప్రతిపాదన కొనసాగుతోంది.

### త్వరలో వ్యసన విముక్తి కేంద్రం

మాదకద్రవ్య వ్యసనానికి గురైన ఖైదీల కోసం ప్రత్యేక బ్యారక్‌ను కేటాయించి, చెర్లపల్లి సెంట్రల్ ప్రిజన్‌లో వ్యసన విముక్తి కేంద్రంను త్వరలో ప్రారంభించనున్నారు. ఇది కౌన్సెలింగ్, మానసిక మద్దతు ద్వారా ఖైదీల పునరావాసానికి తోడ్పడుతుంది. ఖైదీల మానసిక ప్రశాంతత కోసం ధ్యాన మందిరాన్ని, కౌన్సెలింగ్ మరియు అధికారిక అవసరాల కోసం సమావేశ మందిరాన్ని ఆధునీకరించారు. వినియోగంలో లేని సిబ్బంది క్వార్టర్లను వినోద/కార్యక్రమాల మందిరంగా మార్చారు. బయటి ఎస్కార్ట్ పోలీసు సిబ్బందికి కొత్త మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించారు.

### ఉన్నత స్థాయి సందర్శనలు & ప్రశంసలు

7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్ సందర్భంగా దేశ వ్యాప్తంగా వచ్చిన ఉన్నతాధికారులు చెర్లపల్లి జైలును సందర్శించి ప్రశంసించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ మంత్రి డి. శ్రీధర్ బాబు ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తుల నాణ్యతను అభినందించారు. అలాగే ఐఏఎస్ అధికారుల భార్యల సంఘాలు, 10 మంది మహిళా ఐపీఎస్ అధికారులు, ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీకి చెందిన 203 మంది శిక్షణార్థులు జైలును సందర్శించి చెర్లపల్లిని ఆదర్శ సంస్కరణ కేంద్రంగా ప్రశంసించారు

### జాతీయస్థాయిలో చర్లపల్లి ఆదర్శం

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ & సిఎస్ డాక్టర్ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ డి. శ్రీనివాస్, చర్లపల్లి సూపరింటెం డెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ సమర్థ నాయకత్వంలో, చెర్లపల్లి కేంద్ర కారాగారం జాతీయ స్థాయిలో సంస్కరణాత్మక జైళ్లకు ఆదర్శంగా నిలుస్తోందని జైళ్ల శాఖ పేర్కొంది. 2025లో జరిగిన 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్లో, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్‌అండ్‌డీ) నిర్వహించిన మూల్యాంకనంలో చెర్లపల్లి సెంట్రల్ ప్రిజన్‌కు ఉత్తమ జైలు పరిశుభ్రతకు బంగారు పతకం లభించింది.

## 5.39 గ్రాముల డ్రగ్స్ పట్టివేత...

**రాజేంద్రనగర్ మహా ;** బెంగళూరు నుంచి హైదరాబాద్ నగరానికి డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్వోటీ పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరు నుంచి క్యాబ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న సాయిచరణ్, చేతన్ లను ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5.39 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. 6 లిక్కర్ బాటిళ్లు ,3 మొబైల్ ఫోన్స్ సీజ్ చేశారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మహా;** ఈ నెల 29 వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో (సోమవారం) నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లావాసులు ప్రజావాణి ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.



## అలరించిన గోవిందుడి భజన

**హుజూర్ నగర్, మహా:** హుజూర్ నగర్ మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో ఉన్న రామాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భజన కార్యక్రమం వైభవంగా జరిగింది మొదట దేవాలయంలో అర్చకులు పూజలు చేశారు.తిరుపావై సేవా కాలం చదివారు. సాయంకాలం సీతా లక్ష్మణ సమేతుడై రామచంద్రస్వామి మహా మండపంలో శేష వాహనంపై అదిస్తింపజేశారు.షోడశ ఉపచారాలను అర్చకులు జరిపారు. హుజూర్నగర్ కు చెందిన గీతా గోవిందం భజన మండలి సభ్యులు ఆలపించిన కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా నాగలక్ష్మి పాడిన రానీ కారణమేమి రా పాట వీనులు విందుగా సాగింది. గాయకులు గోవిందు, నరసింహ పాడిన పాటలు ఆద్యంతం భక్తి పారవశ్యంతో సాగాయి. ఇట్టి కార్యక్రమంలో భజన మండలి సభ్యులు గోవిందు, సరోజిని, నాగలక్ష్మి, కోటమ్మ, లక్ష్మీ, కవిత, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, నాగరాజు స్థానిక భక్తులు వీరస్వామి, రాజ్యం, సైదులు, వెంకన్న, ఇంకా చిన్నారులు పాల్గొన్నారు. చివరిగా అర్చకులు స్వామి వారి శేష వస్త్రంతో గాయకులను సన్మానించారు.

## క్రైస్తవ సోదరుల విందులో తహసిల్దార్ దశరథ

**వలిగొండ, మహా :** వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడిన క్రైస్తవ సోదరుల విందు కార్యక్రమం కు వలిగొండ మండల తహసిల్దార్ దశరథ హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనారిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి రెవిన్యూ సిబ్బంది చర్చి పాస్టర్లు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా హజరత్ ఖాజాగరీబ్ నవాజ్ ఉరుసు

**సూర్యా పేట జిల్లా మహా :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఖాజా నగర్ లో రెండు రోజుల పాటు హజరత్ ఖాజాగరీబ్ నవాజ్ ఆలై సందాల్ ముబారక్ ఉరుసు ఉత్సవాలు అత్యంత ఘనంగా వైభవోపేతంగా హిందూ ముస్లిం అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా జరుపుకుంటారు మొదటిరోజు గంధం ఊరేగింపు రెండో రోజు ఉర్సు మహోత్సవం జరుగుతుందని గంధం ఊరేగింపు ముజావర్ ల ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఎండి మునీర్ పాల్గొని మాట్లాడుతూ ఈ దర్గా ఎంతో పవిత్రమైనదని ఇక్కడకు ఎంతోమంది చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తూ ఉంటారని ఎంతో మహిమగల ఈ దర్గాను దర్శించుకున్న వారి కోరికలు, వారి మొక్కులు తీరడంతో మళ్లీ మళ్లీ దర్శించుకోవడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసీఫ్ అలీసాబ్, ఫాహిజ్ బాబా, వస్తి బాబా,ఇస్తఫ్ అలీసాబ్ నసీరుద్దీన్, మస్తాన్, వాసిల్, వస్తి బాబా, ఫయాజ్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దెల మంజుల నాగరాజుకు ఘన సన్మానం

**వలిగొండ, మహా :** వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ సర్పంచిగా రెండవసారి గెలుపొందిన మద్దెల మంజుల నాగరాజుకు ఆదివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

### పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి

**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఆయూబ్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఒక సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ అని డిసెంబర్ 28, 1885వ సంవత్సరంలో ఆవిర్భవించిన భారత జాతీయ కాంగ్రెస్ ను 1885 డిసెంబర్ 28 న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజీ బ్రిటీష్ అధికారి ఏ.ఓ హ్యూమ్ స్థాపించారు. దేశ వ్యాప్తంగా ఎంతోమంది గొప్ప నాయకులను తయారు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ గా అధ్యక్షులు పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కై అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను ఈ దేశ ప్రజలు ఎప్పుడు మరువరని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ. నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దేశ ప్రజల అండ ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పార్టీశ్రేణులు పాల్గొన్నారు.





## ఎన్నారై పైళ్ల

### మల్లారెడ్డిని కలిసిన చిన్ననాటి మిత్రులు

**వలిగొండ, మహా:** ఎన్ని ఏళ్ళైనా చెరిగి పోనిది బంధం స్నేహితుల అనుబంధమే అనడానికి ఇదే నిదర్శనం. ఆదివారం వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పైళ్ల మల్లారెడ్డి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కాటేపల్లి రోడ్డు ప్రారంభించేందుకు వచ్చిన సందర్భంగా ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి తనతో పాటు పదవ తరగతి చదివిన మిత్రులు వలిగొండకు చెందిన పబ్బు లక్ష్మయ్య, జింకల దానయ్య సొంత గ్రామమైన సుంకిశాల లో కలిసి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని అభినందించారు



## వేములకొండ సర్పంచ్ వెంకటేశంకు ఘన సన్మానం

**వలిగొండ, మహా :** వలిగొండ మండల పరిధిలోని వేములకొండ సర్పంచిగా ఏర్పుల వెంకటేశం గెలుపొందిన సందర్భంగా ఆదివారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సర్పంచ్ వెంకటేశంను ఘనంగా సన్మానించారు

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు..

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఐపీఎస్

**కరీంనగర్, మహా :** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.



**ప్రధాన నిబంధనలు మరియు భద్రతా చర్యలు:**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: కమిషనరేట్ వ్యాప్తంగా 44 ప్రాంతాల్లో (మున్సిపల్ పరిధిలో 33 చోట్ల) డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి వాహనాలను వెంటనే సీజ్ చేస్తాం. ప్రతి పాయింట్ వద్ద 810 మంది సిబ్బంది బ్రెత్ అనలైజర్లు, బాడీ వార్న్ కెమెరాలతో విధుల్లో ఉంటారు. నిషేధిత ప్రాంతాలు: డిసెంబర్ 31 రాత్రి కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ కట్ట.. తీగల వంతెన పైకి వెళ్లడం, అక్కడ వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధించడమైనది. ఈ ప్రాంతాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతుంది. డీజేలు & సౌండ్ పొల్యూషన్: వేడుకల్లో డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉంది. ధ్వని కాలుష్యానికి సంబంధించి ఫిర్యాదులు అందితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తాం. బాధితులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించవచ్చు. బాణాసంచా నిషేధం: బహిరంగ ప్రదేశాల్లో టపాసులు పేల్చడం నిషిద్ధం. ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపీసీ ప్రకారం కేసులు నమోదు చేస్తాం.

**డ్రగ్స్ పై నిఘా:**

నగర శివార్లలోని గెస్ట్ హౌస్‌లు, ఫాంహౌస్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాం. డ్రగ్స్ వాడకాన్ని గుర్తించేందుకు నార్కో టీమ్స్, శిక్షణ పొందిన జాగిలాలు, డ్రగ్ డిటెక్ట్ కిట్లను ఉపయోగిస్తాం. పట్టుబడిన వారిపై NDPS చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం.

**మహిళా భద్రత:**

వేడుకల సమయంలో మహిళలను వేధించే ఆకతాయిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయి. ముఖ్య ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ మరియు పికెట్స్ ఏర్పాటు చేస్తున్నాం.

**సిపి విజ్ఞప్తి:**

నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు. మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయకండి. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి" అని సీపీ గౌస్ ఆలం కోరారు.



## కాంగ్రెస్ కార్యకర్తకు 50వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మోతిలాల్ నాయక్

**హుజూర్ నగర్ మహా:** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండె బోయిన గూడెం గ్రామపంచాయితీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తకు ఆదివారంపాలకవీడు మండల మాజీ జడ్పిటిసి మాలవత్ బుజ్జి మోతిలాల్ నాయక్ 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గుండె బోయిన గూడెం గ్రామ పంచాయతీ జనరల్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ముండ్ల నగేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం తన గ్రామంలో కష్టపడ్డాడని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ హయాంలో అనేక రకాలుగా వేధించిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన పార్టీ కష్టకాలంలో నిలబడ్డాడని గుర్తు చేశారు గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ చెక్కును కూడా రానివ్వకుండా అప్పటి నాయకులు అడ్డుపడ్డారని అన్నారు. అనేక రకాలుగా బిఆర్ఎస్ నాయకులు వేధించిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశాడని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఓడినా గెలిచినా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలు ఉండేలా చూస్తామని పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి బ్రహనాయుడు,మంత్రిపల్లి గోపాలకృష్ణ,జానపతి చెంచయ్య,గోపి, వెంకటేష్, శ్రీకాంత్,అశోక్ దాసరి నాయుడు సోషల్ మీడియా గుండెబోయిన గూడెం తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ పసల జ్యోతి విజయనందుకు ఘన సన్మానం

**వలిగొండ, మహా:** వలిగొండ మండల పరిధిలోని నరసాయగూడెం గ్రామ సర్పంచ్ గా పసల జ్యోతి విజయనందు గెలుపొందిన సందర్భంగా ఆదివారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి సర్పంచ్ పసల జ్యోతి విజయనందును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ పసల జ్యోతి విజయనంద్ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు



# లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే.. కుటుంబం లోన్ చెల్లించాలా?




ఈ రోజుల్లో ఎంత పెద్ద ఉద్యోగం చేసేవారికైనా.. కొన్ని సందర్భాల్లో లోన్ తీసుకోవాల్సి వస్తుంది. అయితే లోన్ తీసుకున్న వ్యక్తి అనుకోని సందర్భాల్లో మరణిస్తే.. ఆ లోన్ ఎవరు చెల్లించాలి?, ఇది చాలామంది మనసులో మెదిలే ప్రశ్న. ఈ ప్రశ్నకు.. ఇక్కడ సమాధానం తెలుసుకుందాం. నిజానికి పర్సనల్ లోన్ పొందటానికి దాదాపు ఎలాంటి ఆస్తులకు పూచీకత్తు అవసరం లేదు. కాబట్టి దీనిని అన్‌సెక్యూర్డ్ లోన్ కింద పరిగణిస్తారు. కాబట్టి పర్సనల్ లోన్ తీసుకున్న వ్యక్తి మరణిస్తే చెల్లింపు విషయం కొన్ని పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. చాలా బ్యాంకులు లేదా ఫైనాన్స్ కంపెనీలు లోన్‌తో పాటు లోన్ ఇన్సూరెన్స్ కూడా ఇస్తాయి. ఆలాంటి ఇన్సూరెన్స్ ఉంటే.. లోన్ మొత్తాన్ని ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తుంది. కాబట్టి లోన్ భారం.. మరణించిన లోన్ తీసుకున్న వ్యక్తి కుటుంబ సభ్యులపై పడదు. ఇన్సూరెన్స్ లేని సందర్భంలో.. కుటుంబ సభ్యులు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. లోన్ తీసుకున్న వ్యక్తి మరణిస్తే.. అతనికి చెందిన ఆస్తులు ఏవైనా ఉంటే, బ్యాంక్ ఆ ఆస్తులపై క్లెయిమ్ చేయవచ్చు. ఆ ఆస్తుల విలువలో నుంచి లోన్ మొత్తాన్ని తీసుకుంటారు. మిగిలింది వారసులకు అప్పగిస్తుంది. ఒకవేళా కోఅప్లికెంట్ ఉన్నట్లయితే.. ఆ వ్యక్తే లోన్ చెల్లించాలి. గ్యారెంటర్ ఉంటే.. బ్యాంక్ గ్యారంటర్ దగ్గర నుంచి లోన్ రికవర్ చేస్తుంది. ఏ ఆస్తులు లేవు, కోఅప్లికెంట్ లేరు, గ్యారంటర్ లేరు అన్నప్పుడు.. కుటుంబ సభ్యులు వ్యక్తిగతంగా చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ బ్యాంక్ లీగల్ నోటీసులు పంపిస్తుంది. దానికి కుటుంబ సభ్యులు భయపడాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో బ్యాంకులు లోన్ మాఫీ చేసే అవకాశం కూడా ఉంది.







## జెప్టో రూ.11వేల కోట్ల ఐపీఓ.. సెబీకి పత్రాలు

క్విక్ కామర్స్ దిగ్గజం జెప్టో ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన ముసాయిదా పత్రాలను కాన్ఫిడెన్షియల్ విధానంలో మార్కెట్ల నియంత్రణ సంస్థకు సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ సుమారు రూ. 11,000 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాదిలో కంపెనీ లిస్టయ్యే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ఐపీవో సజావుగా సాగితే కార్యకలాపాలు ప్రారంభించిన అత్యంత తక్కువ వ్యవధిలోనే లిస్టయిన యువ అంకుర సంస్థగా జెప్టో నిలుస్తుంది. అలాగే పోటీ సంస్థలు జొమాటో, స్విగ్గీ సరసన కూడా చోటు దక్కించుకుంటుంది. 10 నిమిషాల్లో డెలివరీ సర్వీసుల పేరిట ప్రారంభమైన జెప్టో 7 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో ఇప్పటివరకు ఇన్వెస్టర్ల నుంచి రూ. 16,000 కోట్లు సమీకరించింది. 2023 ఆగస్టులో 200 మిలియన్ డాలర్ల సమీకరణ ద్వారా యూనికార్న్ (బిలియన్ డాలర్ల కంపెనీ) హోదా దక్కించుకుంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ డ్రాప్‌అవుట్స్ అయిన ఆదిత్ పలిచా, కైవల్య వోహ్రా కలిసి దీన్ని నెలకొల్పారు. 2025 సెప్టెంబర్ నాటికి కంపెనీకి 900 డార్క్ స్టోర్స్ ఉన్నాయి.

# వెండి అవసరం!

## మస్క్ ట్వీట్



బంగారం ధరలు మాత్రమే కాకుండా.. వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే కేజీ సిల్వర్ రేటు భారతదేశంలో రూ.2.74 లక్షలకు చేరింది. ఈ ధరలు వచ్చే సంక్రాంతి నాటికి మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఓ ట్వీట్ చేశారు. చైనా కొత్త ఎగుమతి నియమాల గడువు దగ్గర పడుతున్న కొద్దీ వెండి ధరలు పెరగడంపై.. టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లోని ఒక పోస్ట్‌లో "ఇది మంచిది కాదు. అనేక పారిశ్రామిక ప్రక్రియలలో వెండి అవసరం" అని మస్క్ రాశారు. మారియో నవ్ఫాల్ చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ.. మస్క్ ఈ పోస్ట్ చేశారు. చైనా వెండి ఎగుమతులపై ఆంక్షలు ప్రపంచ పరిశ్రమను కుదిపేస్తాయి. 2026 జనవరి 1 నుంచి చైనా అన్ని వెండి ఎగుమతులకు ప్రభుత్వ లైసెన్సులు తప్పనిసరి చేస్తుంది. కాగా మే నుంచి వెండి ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఔన్సుకు దాదాపు 38 డాలర్ల నుంచి 74 డాలర్ల మార్కును దాటేసింది. వెండిని ఆభరణాలుగా కంటే.. అనేక పరిశ్రమలలో (సౌర ఫలకాలు, ఈవీలు, ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, 5జీ మౌలిక సదుపాయాలు) పారిశ్రామిక ప్రక్రియలకు ఉపయోగిస్తారు. వెండి అనేది.. భూమిపై అత్యంత ఉత్తమ విద్యుత్ వాహక లోహం. కాబట్టి దీనిని అనేక అనువర్తనాల్లో ఉపయోగిస్తారు. ఇవన్నీ చూస్తుంటే.. సిల్వర్ ధరలు ఇంకా పెరిగే సూచనలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# 2026 మరింత భయానకం

## వణికిస్తున్న నోస్ట్రడామస్ జోస్యం!

**ప్రముఖ ఫ్రెంచ్ భవిష్యవేత్త నోస్ట్రడామస్ రాబోయే 2026కు సంబంధించి చేసిన సంచలన అంచనాలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతూ, అందరిలో వణుకు పుట్టిస్తున్నాయి. 'న్యూస్ 24' కథనం ప్రకారం నోస్ట్రడామస్ అంచనా వేసిన భయానక పరిణామాలు, ముంచుకొస్తున్న విపత్తుల వివరాల్లోకి వెళితే..**



### 2026 మధ్యకాలంలో మూడవ ప్రపంచ యుద్ధం?

నోస్ట్రడామస్ జోస్యం ప్రకారం 2026 మధ్యకాలం నాటికి మూడవ ప్రపంచ యుద్ధం (World War III) ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇది అత్యంత వినాశకరంగా మారుతుందని నోస్ట్రడామస్ పేర్కొన్నారు. మతం, జాతీయవాదం పేరుతో జనం ఒకరినొకరు చంపుకుంటారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే తూర్పు దేశాల్లో ఇటువంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం గమనార్హం.

### సముద్ర యుద్ధాలు - రాజకీయ మార్పులు

నోస్ట్రడామస్ అంచనాల ప్రకారం.. 2026లో జరిగే భారీ నౌకాదళ ప్రమాదం లేదా సముద్ర యుద్ధం ప్రపంచాన్ని కుదిపేయనుంది. ఒక భారీ నౌక మునిగిపోవడం లేదా నౌకాదళాల మధ్య పోరు ప్రారంభమై అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. సముద్ర తీర ప్రాంతాల్లో ఉద్రిక్తతలు పెరిగి, అగ్రరాజ్యాల మధ్య ఘర్షణకు దారితీయవచ్చు. సముద్రంలో నౌక మునిగిన రోజున.. ఆ సముద్ర శక్తి ప్రపంచ రాజకీయాల గమనాన్ని మారుస్తుందని నోస్ట్రడామస్ తన పద్యాలలో పేర్కొన్నారు.

### ఆర్థిక సంక్షోభం- సామాజిక అశాంతి

2026లో అమెరికా, బ్రిటన్ వంటి అగ్రరాజ్యాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని నోస్ట్రడామస్ అంచనా వేశారు. ఫలితంగా ప్రజల్లో తీవ్ర అసహనం పెరిగి, సామాజిక అశాంతికి దారితీయవచ్చు. విపరీతమైన ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా పలువురు అగ్రనేతల పదవులు చేజారిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

### ప్రకృతి ప్రకోపం: తీవ్రమైన ఎండలు, వరదలు

పర్యావరణ పరంగా కూడా 2026 అత్యంత ప్రమాదకరంగా ఉండబోతోంది. నోస్ట్రడామస్ తెలిపిన వివరాల ప్రకారం తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల పలు ప్రాంతాలు ఎడారులుగా మారిపోతాయి. ఆ తర్వాత ఒక్కసారిగా కురిసే భారీ వర్షాలతో భీకర వరదలు సంభవిస్తాయి. నీటి మట్టాలు పెరగడం వల్ల పర్యావరణానికి, మానవజాతికి అపార నష్టం వాటిల్లుతుందని ఈ ఫ్రెంచ్ జ్యోతిష్యుడు అంచనా వేశారు.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధిపత్యం

రాబోయే కాలంలో సాంకేతిక రంగంలో వచ్చే కీలక మార్పులను ఆయన ముందే ఊహించారు. 2026లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేవలం సలహాదారుగా మాత్రమే కాకుండా, నిర్ణయాధికార స్థాయికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు, అన్ని వ్యవస్థలు ఏఐ నియంత్రణలో నడిచే అవకాశం ఉందని జోస్యం చెప్పారు.

### అణు దాడి- అంతరిక్ష కార్యక్రమాల పతనం

మరో భయానక అంచనా ప్రకారం.. 2026లో అణు దాడి జరిగే అవకాశం ఉంది. ఇది మానవజాతి అంతరిక్ష పరిశోధనలపై ప్రభావం చూపనుంది. 'మార్స్'పై చీకట్లు కమ్ముకుంటాయని, అలాగే ఒక ప్రముఖ దేశం అణు దాడికి సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.

### ఆహార ధాన్యాల ధరల పెరుగుదల

నోస్ట్రడామస్ అంచనాల్లో గోధుమలు, ఇతర ఆహార ధాన్యాల ధరల పెరుగుదల కూడా ఉంది. ఆయన పద్యాల్లో నిర్దిష్టమైన తేదీలు లేకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఆహార సంక్షోభం తప్పదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నోస్ట్రడామస్ చెప్పిన ఈ అంచనాలు చాలా వరకు అస్పష్టంగా ఉంటాయని, వీటిని ఒక్కొక్కరు ఒక్కోలా అర్థం చేసుకుంటున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ నోస్ట్రడామస్ అంచనాలకు దగ్గరగా ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు ఉన్నాయని పలువురు అంటున్నారు.



# మకరజ్యోతి దర్శనం ఎప్పుడంటే..?

**హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో మకర సంక్రాంతి ఒకటి. ఈ పవిత్రమైన పండుగ రోజున అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలలో కనిపించే మకర జ్యోతి దర్శనం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఆ మకర జ్యోతిని దర్శించుకునేందుకు దేశ నలుమూలల నుంచి శబరిమలకు వస్తుంటారు. పవిత్రమైన మకర జ్యోతి దర్శనం అనేది అందరికీ కలిగే భాగ్యం కాదు.. ఎంతో పుణ్యం .. ఎన్నో జన్మల అదృష్టం ఉంటే గానీ ఆ జ్యోతి దర్శన భాగ్యం కలుగదనేది భక్తుల ప్రగాఢ నమ్మకం. అంతేగాదు అపురూప దృశ్యం కోసం గంటల కొద్దీ క్యూ లైన్‌లో వేచి ఉంటారు. అలాంటి పవిత్ర ఘడియ మకర జ్యోతి 2026లో ఎప్పుడంటే..**

శబరిమలలో మకర జ్యోతి దర్శనం జనవరి 14, 2026 సాయంత్రం సుమారు 6:30 PM నుండి 6:55 PM (IST) మధ్య జరుగుతుందని అంచనా. ఈ సమయంలో భక్తులు పొన్నంబలమేడు వద్ద ఆకాశంలో కనిపించే దివ్యమైన జ్యోతిని దర్శిస్తారు. ఈ జ్యోతి అయ్యప్ప స్వామి ఆశీస్సులను సూచిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.

మకర జ్యోతి శబరిమల యాత్రలో అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక ఘట్టం. ఈ జ్యోతి అయ్యప్ప స్వామి దివ్య సాన్నిధ్యాం తోపాటు ఆధ్యాత్మిక శక్తిని, శాంతిని ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం. మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వల్ల ఈ సమయం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఈ సందర్భంగా భక్తులు కఠినమైన వ్రత దీక్షను పాటిస్తూ, 41 రోజుల పాటు నియమ నిష్టలతో అయ్యప్ప స్వామిని ఆరాధిస్తారు.

**ప్రధాన ఆకర్షణగా స్వామి తిరువాభరణ ఊరేగింపు..**

మకర జ్యోతి రోజున పందళం మహారాజుల మహల్ నుంచి మూడు పెట్టెల్లో పవిత్ర తిరువాభరణాలు శబరిమలకి తీసుకువస్తారు. ఆ రోజు సాయంత్రం అయ్యప్ప స్వామికి తిరువాభరణ అలంకారం చేస్తారు. అనతరం దీపారాధన నిర్వహిస్తారు. ఇక ఈ రోజు పొన్నంబలమేడులో మకర జ్యోతి మూడు సార్లు దర్శనం ఇస్తుంది.

**భక్తులకు సూచనలు..**

మకర జ్యోతి దర్శనం కోసం వెళ్లే భక్తులు ముందుగానే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. అలాగే భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకుని, అధికారుల సూచనలను పాటించాలి. చివరగా ఈ మకర జ్యోతి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం తోపాటు అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులను పొందే గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. కొత్త ఏడాదిలో ఈ పవిత్ర క్షణాన్ని దర్శించేందుకు భక్తులంతా సిద్ధంగా ఉండాలి. కాగా, భక్తులకు జనవరి 19, 2026 రాత్రి 9 గంటల వరకు దర్శనానికి అవకాశం ఉంటుంది. జనవరి 20, 2026 శబరిమల ఆలయాన్ని తిరిగి మూసివేస్తామని దేవస్వం బోర్డు పేర్కొంది.

## ఉక్రెయిన్‌కు పుతిన్ సంచలన హెచ్చరిక



**మాస్కో:** రష్యా ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు శాంతి చర్చల వేళ అధ్యక్షుడు పుతిన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరు దేశాల మధ్య శాంతియుత మార్గం ద్వారా సమస్య పరిష్కారానికి ఉక్రెయిన్ ముందుకు రాకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. లేని పక్షంలో సైనిక మార్గాలను అనుసరించాల్సి ఉంటుందని పుతిన్ చెప్పుకొచ్చారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా ఆ దేశ మిలిటరీ కమాండ్ పోస్టును సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరిసిమోవ్, రష్యన్ దళాలతో పుతిన్ చర్చలు జరిపారు. అనంతరం పుతిన్ మాట్లాడుతూ.. రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం చర్చలు జరుగుతున్నాయి. శాంతి చర్చలపై ఉక్రెయిన్ అధికారులకు పెద్దగా ఆసక్తి లేనట్లుగా ఉంది. సమస్య పరిష్కారానికి వాళ్లు తొందరపడటం లేదు. ఒక వేళ ఉక్రెయిన్ అధికారులు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ఇష్టపడకపోతే.. ప్రత్యేక సైనిక చర్యతో మా లక్ష్యాలను సాధిస్తాం. రష్యా దాడులు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

### రష్యా దాడులు..

మరోవైపు.. శాంతి చర్చల వేళ ఉక్రెయిన్‌పై రష్యా దళాలు విరుచుకుపడ్డాయి. కీవ్‌పై లాంగ్ రేంజ్ ప్రెసిషన్ గైడెడ్ ఆయుధాలతో భారీ దాడి చేసింది. ఈ దాడులను జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. ఉక్రెయిన్ దౌత్యపరమైన మార్గాలకు కట్టుబడి ఉందని.. మాస్కోనే యుద్ధం పొడిగించాలని చూస్తోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో ఒకరు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. అంతేకాకుండా భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు తెలిసింది.



# ఆ రోజులు పోయాయి

ఈ ఏడాదిని రష్మిక నామ సంవత్సరం అనంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే.. ఈ ఏడాదంతా పానిండియా రేంజ్‌లో అదరగొట్టేసింది రష్మిక. చావా, సికిందర్, థమ్మా.. మూడు బాలీవుడ్ సినిమాలు. తెలుగు, తమిళ బైలింగ్వెల్''కుబేరా'. అలాగే లేడీ ఓరియెంటెడ్ మూవీ 'ది గాళ్‌ఫ్రెండ్'. ఒక్క ఏడాదిలోనే అయిదు సినిమాలు. ఈ ఏడాదిలో ఇన్ని సినిమాలు చేసిన హీరోయిన్ లేదు. ప్రస్తుతం హిందీ 'కాక్‌టెయిల్', తెలుగు 'మైసా' సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయి. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాత్రల ఎంపిక విషయంలో తనలో వచ్చిన మార్పు గురించి ఆసక్తికరంగా మాట్లాడింది రష్మిక. 'నటిగా సినిమా సినిమాకీ బాధ్యత పెరుగుతూనే ఉంది. ఇప్పుడు పాత్రల కోసం వెంపర్లాడే స్థితి నుంచి, మంచి పాత్ర కోసం ఆరాటపడే స్థాయికి చేరుకున్నాను. డబ్బు కోసం మాత్రమే సినిమాలు చేసే రోజులు పోయాయి. ప్రస్తుతం నా కోసం రచయితలు ప్రత్యేకంగా కథలు తయారు చేస్తున్నారు. ఓ విధంగా ఇది నా విజయం. ఫలానా తరహా పాత్రలే చేయాలని అనుకోవడం లేదు. నా కంటే రచయితలనే ఈ విషయంలో ఎక్కువగా నమ్ముతాను. నాకు సూటయ్యే పాత్రలనే వారు నా దగ్గరకు తెస్తారని నా నమ్మకం.' అని తెలిపింది రష్మిక.



# అంత భారమా?

హీరోయిన్లు ఏ కాస్త బరువు పెరిగినా... ట్రోలింగ్ మొదలవుతుంది. మీమ్స్ చుట్టుముట్టి వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తాయి. మరోవైపు 'బరువు పెరగడం' అనేది నటీమణుల కెరీర్‌కు కూడా బ్రేక్‌లు వేస్తుంది. 'ఇంత బరువు మాత్రమే ఉండాలి... ఈ రంగులో ఉంటేనే అందంగా ఉన్నట్లు... ఇలా నడిస్తేనే నడక... ఇలా నవ్వితేనే నవ్వు' ఇలాంటి కృత్రిమ కొలమానాలు చిత్రపరిశ్రమలో బలంగా ఉన్నాయి. ఇలాంటి కొలమానాలు వినడానికి ఇబ్బందిగా ఉండడం మాత్రమే కాదు కెరీర్ పరంగా ఆర్టిస్టు లకు నష్టం కలిగిస్తాయి. ఇందుకు తాజా ఉదాహరణ నటి రాధికా ఆప్టే. 'అద్భుత నటి'గా పేరు తెచ్చుకున్న రాధిక ఒక మెగా హిట్ సినిమాలో నటించే అవకాశాన్ని కోల్పోయింది. 'ఒక పెద్దప్రాజెక్ట్‌లో భాగమయ్యే అవకాశం వచ్చింది. నన్ను దృష్టిలో పెట్టుకునే స్క్రిప్ట్‌లో నా పాత్రను తీర్చిదిద్దారు. ఒక టూర్‌కు వెళ్లి వచ్చిన తరువాత నేను కాస్త బరువు పెరిగాను. అయితే అది నాకు ఇబ్బందికరమైన, అనారోగ్యకరమైన బరువేమీ కాదు. ఫొటోషూట్ తరువాత నా ఫొటోగ్రాఫ్స్ చూస్తూ.... దిస్ ఈజ్ సో ఫ్యాట్ అన్నారు. ఆప్రాజెక్ట్ నుంచి నన్ను తప్పించారు. ఆ సినిమా భారీ విజయాన్ని సాధించింది. మూడు, నాలుగు కిలోల బరువు మంచి అవకాశాన్ని కోల్పోయేలా చేసింది. లొంగిపోను.. బరువు పెరిగినప్పుడు బాధ పడతాను. బరువు తగ్గించుకోవాలనుకుంటాను. బరువు గురించి అతిగా ఆలోచించడం కూడా ఒక సమస్యే. ఈ సమస్య నాకు గతంలో లేదు. ఎందుకంటే నేను సహజ సౌందర్యాన్ని నమ్ముతాను. సహజ సౌందర్యం అనే భావనకు ఎప్పుడూ కట్టుబడి ఉంటాను. ఈ సంఘటన నన్ను మరింత దృఢంగా మార్చింది'. ఒక వైపు కెరీర్, మరోవైపు తాను నమ్ముకున్న విలువలు... ఈ అంతర్గత సంఘర్షణ చివరికి ఆప్టేను థెరపీ వరకు తీసుకువెళ్లింది. 'నేను నమ్ముకున్న విలువలకు కట్టుబడి ఉంటాను. అందానికి సంబంధించి మీ ఆలోచనలు, అభిప్రాయాలకు నేను లొంగిపోను' అంటున్న రాధికా ఆప్టే వయసుకు సంబంధించి స్త్రీ, పురుషుల విషయంలో అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను ప్రశ్నించింది. మొత్తానికైతే... 'ఇండస్ట్రీ ఎక్స్‌పెక్టేషన్స్' అనే భావన, హానికరమైన సౌందర్య ప్రమాణాలు నటీమణులపై ఎంత మానసిక ఒత్తిడి పెంచుతాయో చెప్పడానికి రాధికా ఆప్టే మాటలే సాక్ష్యం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com